వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
బుధవారం 4, సెప్టెంబర్ 2024
16 పేజీలు



## పాలకుర్తి-వావిలాల మధ్య ఘోర రోడ్డు ప్రమాదం





బస్సును ఢీకొన్న లారీ
ఘటనలో ముగ్గురి మృతి..
నలుగురికి తీవ్రగాయాలు

16లో..

# మానుకోట జిల్లాకు 5కోట్ల సాయం



2 లో..

- నష్టపోయిన ప్రతి ఒక్కరిని ఆదుకుంటాం
- తక్షణ సాయంగా సీతారంతండా ప్రతి కుటుంబానికి 10వేల సాయం ప్రకటన
- వరద ముంపుకు గురైన మూడు తండాలకు తక్షణమే ఇందిరమ్మ ఇల్లు
- అధికారులు అప్రమత్తంగా వ్యవహరించిన తీరు అభినందనీయం
- హైడ్రాబాద్ తరహాలో మాహబూబాబాద్‌లో భూకబ్జాదారులపై ఉక్కుపాదం
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



మహబూబాబాద్, ప్రభాతవార్త:

గత నాలుగు రోజుల క్రితం కురిసిన అకాల వర్షానికి తీవ్రంగా నష్టపోయిన మహబూబాబాద్ జిల్లాకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రూ.5కోట్ల సాయం ప్రకటించారు. భారీ వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి ఒక్కరిని ప్రభుత్వం అన్ని విధాలు ఆదుకుంటుందన్నారు. మంగళవారం పురుషోత్తమాయగూడెం ఆకేరు బ్రిడ్జి వద్ద ధ్వంసమైన రోడ్డును, ప్రక్కనే ఉన్న సీతారంతండా ముంపు గ్రామాన్ని సందర్శించి బాధితులకు మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ఇండ్లు నష్టపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, చనిపోయిన వారికి రూ.5లక్షల చొప్పున నష్టపరిహారం ప్రకటించారు.

# చిరుత జాడ చిక్కేనా!

2 లో..





- మూడేళ్ళ వయసున్న మగ చిరుతగా అధికారులు ధ్రువీకరణ..?
- పులిని గుర్తించేందుకు ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసిన అటవీ శాఖ అధికారులు..?
- చిరుత అలజడితో వన్యప్రాణులు వేటగాళ్లు అలర్ట్ అయినట్లు వినికిడి..?
- గతంలో వేటగాళ్ల ఉచ్చులకు బలైన పెద్దపులి కథ అటవీ శాఖ అధికారులకు గుర్తుందా..
- గత తప్పిదాలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉన్నారా..?

ములుగు క్రైం, ప్రభాతవార్త : ములుగు జిల్లాలో గడిచిన కొద్ది సంవత్సరాలుగా పెద్ద పులులు, చిరుత పులుల అలజడి జిల్లాలో ఏదో ఒక మూల కనబడుతోంది. కనబడినట్టే కనబడిన పులుల జాడ కనుమరుగవుతోంది. విస్తారమైన అభయారణ్యంతో...

# జిల్లాలకు హైడ్రా..

12 లో..



- చెరువుల కబ్జాలను సహించం
- ఓరుగల్లును కాపాడుతాం
- చెరువుల కబ్జాల లెక్కలు వెలికి తీయండి
- అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త: గత మూడురోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గత రెండు రోజులుగా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలో వరద బాధితులను,ఆయా ప్రాంతాలను సందర్శించిన సందర్భంగా మంగళవారం మహబూబాబాద్‌లో అధికారులతో నిర్వహించిన రివ్యూలో సీఎం రేవంత్ రెడ్డి హైడ్రా గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి జిల్లాకు హైడ్రా సంస్థను ఏర్పాటు చేస్తామని అందుకు జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు, ఆయా జిల్లాల్లో కనుమరుగైన చెరువుల ఆక్రమణలను వెలికితీయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

# మానుకోట జిల్లాకు 5కోట్ల సాయం

మొదటి పేజీ తరువాయి

పది రోజుల వరకు నిత్యావసర సరకులు ఉచితంగా పంపిణీ చేసేందుకు ఖర్చుల నిమిత్తం ప్రతి కుటుంబానికి రూ.10వేల తక్షణ సాయంగా అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఆకేరువాగులో పంటనష్ట పోయిన ఎకరానికి రూ.10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. మరణించిన పశువులకు రూ.50వేలు, గొర్రెలు, మేకలకు రూ.5వేలు అందజేయాలని అధికారులకు తెలిపారు. పశు, పంట నష్టం, ఇతర వాణిజ్య పంటల నష్టంపై ప్రత్యేక సర్వే నిర్వహించి పరిహారం అందజేస్తామన్నారు. ఆకేరువాగు పొంగి ఇండ్లలోని పట్టాదారు పాసుపుస్తకాలు, ఆధార్‌కార్డులు, సర్టిఫికెట్లు పోయిన వారికి ఒక ఎఫ్ఐఆర్ దాఖలు చేసి అందరికి నూతన కార్డులు, సర్టిఫికెట్లు అందజేయాలని జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. జిల్లాలో 28సెంటీమీటర్ల వర్షం కురిసినప్పటికీ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించడం అభినందించదగ్గ విషయం అన్నారు. జిల్లాలో నలుగురు చనిపోవడం బాధాకరమని, వారిలో ఇద్దరు ఈ జిల్లాకు చెందిన వారైతే, మరో ఇద్దరు ఖమ్మం జిల్లాకు చెందినవారన్నారు. సుమారు 30వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని, 680మందికి పునరావాసం కల్పించడం జరిగిందన్నారు. 215 పశువులు చనిపోవడం జరిగిందని, 15ఇండ్లు పూర్తిగా ధ్వంసం కావడం, 96ఇండ్లు పాక్షికంగా ధ్వంసం కావడం జరిగిందన్నారు. మహబూబాబాద్ మున్సిపాలిటిలో 12కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. కారెపల్లికి చెందిన సైంటిస్టు అశ్విని, తండ్రి మోతీలాల్ వరదలో కొట్టుకపోయి చనిపోవడం జరిగిందని వారికి కనీసం ఇల్లు కూడా లేదని వారికి తక్షణమే ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇవ్వాలని ఆ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించామన్నారు. వరద ముంపుకు గురైన మూడు తండాలను కలిపి ఒక ఆదర్శ కాలనీగా ఏర్పాటు చేసి వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి పట్టాలు ఇచ్చే విధంగా ప్రతిపాదనలు ఇచ్చి పనులు ప్రారంభించాలన్నారు. కేంద్రప్రభుత్వానికి నష్టపరిహారాన్ని అంచనా వేసి తెలుపాలన్నారు. దేశ ప్రధాని మోదిని తెలంగాణకు వరద ముంపు ప్రాంతాలను పరిశీలించడానికి ఆహ్వానించామన్నారు. దీనిని జాతీయ విపత్తుగా పరిగణించి కేంద్రం తక్షణ సాయంగా 2వేల కోట్లు అందజేయాలన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా సహాయాన్ని అందించేలా కేంద్రప్రభుత్వాన్ని కోరడం జరిగిందన్నారు. వరదకు ఇండ్లు, రోడ్లపైకి వచ్చిన బురదను ట్యాంకర్లు పెట్టి శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమయంలో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని వైద్యశాఖ ఆధ్వర్యంలో క్యాంపులు ఏర్పాటు చేసి వారికి చికిత్స అందించాలన్నారు. దోమలు రాకుండా వారు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ఇతర ప్రాంతాల నుండి సిబ్బందిని రప్పించుకొని పనులు పూర్తి చేయాలని రెవెన్యూ అధికారి, ఐజికి ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. చాలా ప్రాంతాల్లో విద్యుత్ స్థంభాలు కూలిపోవడం జరిగిందని తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సీతక్క చెప్పిన విధంగా నష్టాలు జరిగే ప్రాంతాలను ఎంపిక చేసుకొని బ్లూబుక్ తయారుచేసుకోని కలెక్టరేట్‌లో భద్రపరుచుకోవాలని విపత్తులు వచ్చే సమయంలో ఎలాంటి సహాయక చర్యలు చేపట్టాలో ముందస్తుగా తెలుసుకోవచ్చన్నారు. హైదరాబాద్‌లో ఏ విధంగా హైడ్రా పెట్టి చెరువులను ఆక్రమించుకున్న వారి కట్టడాలను కూల్చుతున్నామో మహబూబాబాద్‌లో కూడా అనేక ఆక్రమణలు జరిగాయని వాటిని స్వాదీనం చేసుకునే విధంగా జిల్లాలో ఒక సిస్టమ్ ఏర్పాటు చేసుకొని ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రకృతిపై దాడి చేస్తే అది మనమీద దాడిచేస్తుందన్నారు. రాష్ట్రం మొత్తం హైడ్రా తరహాలో అన్ని జిల్లాలో ఏర్పాటు చేసి చెరువులను రక్షించే విధంగా ఆక్రమణ దారులపై ఒక నివేదిక ఏర్పాటు చేసుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదన్నారు. మహబూబాబాద్ జిల్లాలో చెరువులను సమీక్షించి ఆక్రమణదారులను, వారికి సహాయం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను ఆదేశించారు. అమెరికాలో జల్సాలు చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి కుమారుడు ట్విట్టర్‌లో మా ప్రభుత్వంపై దాడులు చేస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నాయకుడు నాలుగు రోజుల నుండి కనీసం ఎక్కడ కనిపించకుండా ఫామ్‌హౌజ్‌లోనె ఉంటున్నాడన్నారు. వంద ఎలుకలు తిన్న పిల్లి మళ్లీ ఇలాంటి తప్పులు చేయనని తీర్థయాత్రలకు పోయినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఖమ్మంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆక్రమించుకున్న కలువలను తొలగించడానికి మీరు చిత్తశుద్ధితో సహకరిస్తారా అని హరీష్‌రావును సూటిగా ప్రశ్నించారు. గత పదేండ్లలో ఎన్నో వరదలు వచ్చాయని ఒక్కరోజైన వారిని పరామర్శించడానికి వెళ్లారా అని మాజీ ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. మానవత్వం లేని వ్యక్తిగా పది సంవత్సరాలు ప్రభుత్వాన్ని నడిపిన మీరు ఈ రోజు ప్రజల కోసం పనిచేస్తున్న ప్రభుత్వంపై అబండాలు వేస్తారా అని మండిపడ్డారు.

–రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా తీవ్ర ఇబ్బందులకు గురైన రైల్వే ప్రయాణికులకు 17వందల మందిని సురక్షిత ప్రాంతాలకు పంపి వారికి కావాల్సిన ఆహారం, వసతి అందించి జిల్లాలో ఆస్తి,ప్రాణ నష్టం తగ్గించిన అధికంగా లేకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేసిన జిల్లా యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

–రాష్ట్ర గ్రామీణ,మంచినీటి సరఫరా, మహిళా శిశుసంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ విపత్తులు సంబవించినప్పుడు నష్ట నివారణ కోసం ప్రత్యేకంగా అన్ని విభాగాలతో కోఆర్డినేషన్ కమిటీ నియమించాలన్నారు. జిల్లాలోజరిగిన ప్రాణ, ఆస్తి, పశు, పంట, రోడ్లు, చెరువుల నష్టం యొక్క పూర్తి వివరాలు సేకరించాలన్నారు. జిల్లాలో వర్షాల కారణంగా ముందస్తు ప్రణాళికలతో పనిచేసిన వారి సేవలు మరువలేమని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాంనాయక్, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్, ఎమ్మెల్యేలు మురళినాయక్, యశస్వినిరెడ్డి, కోరం కనకయ్య, కె.ఆర్ నాగరాజు, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, ఐజి, జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, సంబందిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిరుత జాడ చిక్కేనా..!

మొదటి పేజీ తరువాయి

కూడుకున్న ఛత్తీస్‌ఘడ్ వంటి సరిహద్దు రాష్ట్రాల నుండి పోరుగునున్న భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలతోపాటు ములుగు జిల్లాలో పెద్దపులులకు, చిరుతపులులకు ఆవాసయోగ్యమైన నీటి వసతులు ఉన్నాయి. గతంలో కన్నా ఇప్పుడు జిల్లాలో భిన్నమైన పరిస్థితులు ఉన్నాయి. ఈ క్రమంలోనే పులులు చుట్టపు చూపుగా వస్తూ గడచిన నాలుగైదు సంవత్సరాలుగా ములుగు జిల్లాలో వాటి ఉనికిని చాటుకుంటున్నాయి. ఈ క్రమంలో పాకాల అభయారణ్యం నుంచి వచ్చినట్లుగా భావిస్తున్న చిరుత ములుగు జిల్లా, ములుగు మండలం, మదనపల్లి గ్రామ శివారు ప్రాంతంలో రెండు రోజుల క్రితం తన అడుగుల జాడల ఉనికితో చిరుతపులి ఉందన్న వార్త జంతు ప్రేమికులను సంతోషపరిచింది. మరోపక్క చిరుత పులి సంచారంతో మదనపల్లి గ్రామంలో స్థానికంగా కలకం రేపుతోంది.

మదనపల్లి శివారులోని అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తున్నట్టు గుర్తించిన ఆ గ్రామ ప్రజలు వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ములుగు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్ ఆధ్వర్యంలో అటవీ శాఖ సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. అక్కడున్న చిరుత అడుగులను గుర్తించి వాటి కొలతలు తీసుకున్నారు. పెద్దగా అటవీ ప్రాంతంలేని చోట చిరుత పులి ఆనవాళ్ళు కనిపిస్తుండటంతో పరిసర ప్రాంతాల గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు.

**మూడేళ్ల వయసున్న మగ చిరుతగా గుర్తింపు..**

చిరుతపులి మహబూబాబాద్ జిల్లా పాకాల అడవి ప్రాంతం నుంచి ములుగు వైపునకు వచ్చి ఉంటుందని చిరుతపులి అడుగు జాడలను పరిశీలించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ డోలి శంకర్ అనుమానం వ్యక్తం చేశారు. చిరుత అడుగుల కొలతలను బట్టి సుమారు మూడేళ్ల వయసున్న మగ చిరుత పులిగా భావిస్తున్నారు. మదనపల్లి శివారులో అంతం మాత్రమే అటవీ ప్రాంతం ఉండటం, అక్కడే చిరుతపులి అడుగుల ఆనవాళ్ల కనిపించడంతో స్థానికుల్లో తీవ్ర భయాందోళన వ్యక్తం అవుతోంది. మదనపల్లి శివారులో సంచరించిన చిరుతపులి అక్కడి నుండి జాకారం, ప్రేమ్ నగర్ మీదుగా అటవీ ప్రాంతానికి వెళ్లినట్లు అడుగుల జాడను బట్టి అటవీ అధికారులు అంచనా వేస్తున్నారు. దీంతో ప్రేమ్‌నగర్, మదనపల్లి, జాకారం, మాన్ సింగ్ తండా ప్రజలు తమ గ్రామ సమీప అడవుల్లోకి వెళ్లొద్దని అటవీ శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. పశువుల కాపర్లు పొలాల వద్దకు వెళ్లే కూలీలకు పాదముద్రలు, చిరుత ఆనవాళ్లు కనిపిస్తే ఫారెస్ట్ అధికారులకు 9849358923, 9440810881 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని సూచించారు. చిరుత సంచరిస్తున్నందున పశువుల కాపరులతో పాటు సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

**ములుగు జిల్లాలో పులుల ఆనవాళ్లు కొన్ని ఇలా..**

మంగపేట మండల పరిధిలో పాకాల కొత్తగూడ సమీప అడవుల్లో ఫిబ్రవరి – 2022 సంవత్సరంలో పెద్దపులి సంచరించింది. అప్పట్లో





జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం రేపింది. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు మంగపేట అటవీ రేంజ్ పరిధిలో అడవులను ఆనుకొని ఉన్న గూడాల ప్రజలను అప్రమత్తం చేశారు.

2020 ఆగష్టు నెలలో ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలంలో పులి సంచారం కనిపించింది. అప్పట్లో గోదావరిలో వరద తీవ్రత అధికంగా ఉండటం వల్ల అది ఇక్కడే సంచరిస్తున్నట్లు అధికారులు అంచనాకి వచ్చారు.

2022వ సంవత్సరం నవంబర్ రెండవ వారంలో ములుగు జిల్లా వాజేడు మండలం మొరుమూరు గ్రామ పంచాయతీ పరిధిలోని బిజినేపల్లి, మొరుమూరు, గుండ్లవాగు పరిసర అటవీ ప్రాంతాల్లో చిరుతపులుల సంచారం కలకలం రేపింది. బిజినేపల్లి గ్రామానికి చెందిన కుర్సం సారయ్య ఇంటి వద్ద మేకల మందపై దాడి చేసింది. అందులోని ఒక మేకను నోటకర్చుకోవడం చూసి గ్రామస్తులు కేకలు వేయడంతో అడవిలోకి పారిపోయింది. ఆతర్వాత ఆదివారం సాయంత్రం మూడు చిరుత పులులు వచ్చాయి. అవి శ్యామల రమేష్ ఇంటి మీదుగా మొక్కజొన్న పైరు నుండి గొర్రెలు ఉంటున్న ప్రదేశానికి వెళ్లాయి. అక్కడ గొర్రెల కాపరులు, కాపలా కుక్కలు ఉండడం చూసి తిరిగి అడవిలోకి వెళ్లిపోయాయి.

**వేటగాళ్ల ఉచ్చులకు బలైన పెద్దపుల్లి ఘటన అటవీ శాఖ అధికారులకు గుర్తుందా..**

సెప్టెంబర్ 2021వ సంవత్సరంలో తాడ్వాయి మండలం కొడిశాల



అడవుల్లో పెద్దపులి వేటగాళ్ల ఉచ్చులకు బలి అయిన సంగతి విధితమే. కూంబింగ్‌కి వెళ్ళిన తాడ్వాయి పోలీసులకు మృతి చెందిన పెద్దపులి ఆనవాళ్ళతో వేటగాళ్ల గుట్టు బాహ్య ప్రపంచానికి తెలిసింది. విచారణలో అధికారులకు చిక్కిన వేటగాళ్లను కటకటాలపాలు చేసారు. రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన పెద్దపులి వేట ములుగు జిల్లా అటవీ అధికారుల పని తీరుపై అప్పట్లో పెనుదుమారం లేపింది. జిల్లా అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్య ఫలితమే పెద్దపులి మృత్యువాత పడిందన్న పెద్ద అపవాదు అటవీ శాఖ అధికారులు మూటగట్టుకున్నారు. జంతు ప్రేమికుల నుండి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు.

**గత తప్పిదాలు జరగకుండా అటవీ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉన్నారా?**

చిరుతపులి సంచారంతో మదనపల్లి గ్రామం శివారులోని అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచరిస్తున్నట్టు చిరుతపులి అడుగుల ద్వారా గుర్తించిన వెంటనే అటవీ శాఖ అధికారులకు చిరుతపులి జాడను కనుగొనేందుకు అప్రమత్తమయ్యారు. చిరుతపులిని గుర్తించడం కోసం ములుగు అటవీ శాఖ అధికారులు ప్రత్యేకంగా ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు అటవీ శాఖ అధికారులు వెల్లడించారు. ఇంతవరకు బాగానే ఉన్నా అడవి శాఖ అధికారుల కళ్లుకప్పి నేటికీ జిల్లాలో ఏదో ఒక మారుమూల అటవీ ప్రాంతాల్లో యదేచ్ఛగా వన్యప్రాణుల వేట జరుగుతుందని ప్రజల్లో వినబడుతోంది. దుప్పులు, జింకలు, మనుబోతులు, కొండ గొర్రెలు వంటి జంతువులను నీటి ఆవాస ప్రాంతాల్లో వేటగాళ్లు మాటువేసి మట్టుపెడుతున్నారనే సమాచారం ఉంది. కొందరు కిందస్థాయి అధికారులు అండతో వన్యప్రాణుల వేటగాళ్ల ముఠా తమ కార్యకలాపాలను మారుమూల అటవీ ప్రాంతాల్లో యదేచ్ఛగా కొనసాగిస్తుందని క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వినబడుతుంది. ఈక్రమంలో మదనపల్లి సమీప అటవీ ప్రాంతంలో అటవీ అధికారులు మగ చిరుతపులి ముద్రలుగా గుర్తించిన చిరుత పులి వన్యప్రాణుల వేటగాళ్ల వేటుకు బలికాకుండా అటవీ శాఖ అధికారులు అప్రమత్తం కావాలని జంతు ప్రేమికులు అధికారులను కోరుతున్నారు. గతంలో వేటగాళ్ల ఉచ్చులకు బలైన పెద్దపుల్లి సంరక్షణలో నిర్లక్ష్యంగా ఉండి ప్రజాగ్రహానికి గురైన అధికారుల కాకుండా, గత తప్పిదాలు జరగకుండా ఇప్పటి అటవీ శాఖ అధికారుల అప్రమత్తంగా ఉన్నారా..? అన్న జంతు ప్రేమికుల ప్రశ్నలకు అటవీ శాఖ అధికారుల పనితీరే సమాధానం అవుతుంది.

**వన్యప్రాణుల వేటాడితే కఠిన కారాగార శిక్ష : రాహుల్ కిషన్ జాదవ్, ములుగు జిల్లా అటవీ శాఖ అధికారి...**

మానవులు, ఇతర జీవరాశులతో కలిసిఏర్పడే సహజ ప్రపంచమే ప్రకృతి అడవుల నరికివేత వన్యప్రాణుల జీవనానికి అడ్డంకిగా మారాయి. జీవరాశులకు ఆవాస యోగ్యం లేక నశించి పోతున్నాయి. వేటగాళ్ల బారిన పడి అనేక జంతువులుగా హతమారుస్తున్నాయి. పాతకాలంలో రైతు పంట రాగానే కొన్ని వరి కంకులను ఇంటి ముందు వేలాడదీస్తే పిట్టలు వచ్చి తినేవి. భారత ప్రభుత్వం వన్యప్రాణులను సంరక్షించడం కోసం, అంతరించిపోతున్న జంతువుల పునరుజ్జీవనం కోసం 1972లో 'వన్యప్రాణి సంరక్షణ చట్టం' తెచ్చింది. ఈ చట్టం ప్రకారం వన్య ప్రాణులను వేటాడినా, వాటి జీవనానికి ఆటకం కలిగించినా నేరం. వన్యప్రాణులను వేటాడితే 7 సంవత్సరాల నుండి 10 సంవత్సరాల వరకు కఠిన కారాగార శిక్ష పడుతుంది.

# ప్రభుత్వ భూమిని కాపాడుదాం..

## కాంగ్రెస్ నేత వాసాల

## ఐదోవ రోజు దీక్షలకు సంఘీభావం..

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

జమ్మికుంట పట్టణంలో 10కోట్ల రూపాయల విలువ చేసే సర్వే నెంబర్ 467, 654లలో 22గుంటల ప్రభుత్వ భూమిని కబ్జాదారులు అన్యాక్రాంతం చేసుకుని, దస్తావేజులు పుట్టించుకొని, నాయకులతో, అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూమిని కాజేయడానికి విఫలయత్నాలు చేస్తుండడంతో కాంగ్రెస్ పార్టీ నేత యండి అక్బర్ పాషా, సామాజిక కార్యకర్త గుర్రపు మహేంద్రనాథ్‌లు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి ఐదోవ రోజుకు చేరుకున్నాయి. స్థానిక తహసిల్దార్ కార్యాలయం ముందు చేపట్టిన ఈ దీక్షలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాసాల రామస్వామి దీక్ష శిబిరాన్ని సందర్శించి, సంఘీభావం తెలిపారు. ప్రభుత్వ పరంగా నిరుపేదలకు ప్రభుత్వ అవసరాలకు దక్కవల్సిన కోట్లాది రూపాయల విలువ చేసే భూమి కబ్జాదారుల పరం కాకుండా కాపాడుదామని ఈ సందర్భంగా రామస్వామి అన్నారు. జమ్మికుంట ప్రాంతంలోని పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, మేధావి వర్గాలు ముందుకువచ్చి ప్రభుత్వ భూమిని కాపాడుకోవడానికి తరలిరావాలని, రామస్వామి పిలుపునిచ్చారు.



### దీక్ష చేస్తున్న వారితో మాట్లాడిన జిల్లా కలెక్టర్...

జమ్మికుంట తహసిల్దార్ కార్యాలయం ముందు కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నాలు జరుగుతున్నాయని, తప్పుడు దస్తావేజులు పుట్టించారని, దస్తావేజుల పరిశీలన కలెక్టర్ సమక్షంలో జరగాలని దీక్ష చేస్తున్న నేతలు జిల్లా కలెక్టర్‌కు టెలిఫోన్‌లో వివరించారు. భూమికి సంబంధించిన వివరాలను కలెక్టర్ పమేలా సత్పతి ఈమెయిల్‌లో పంపించడం జరిగింది.

### ప్రభుత్వ భూమి కబ్జాపై ప్రణవ్ ఆరా..

జమ్మికుంట ఎమ్మార్వో కార్యాలయం ముందు పెసరబండ భూమి కబ్జాపై జరుగుతున్న రిలే నిరాహార దీక్షలకు తమ మద్దతు కావాలంటూ ప్రణవ్‌బాబును దీక్ష చేస్తున్న నేతలు కోరగా, మొత్తం వివరాలు సేకరిస్తున్నానని, రెండు రోజులలో దీక్ష శిబిరాన్ని సందర్శిస్తానని ఒడితల ప్రణవ్ దీక్ష కూర్చున్న వారికి హామీ ఇచ్చారు.

# గెస్ట్ లెక్చరర్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**ఆలేరు ప్రభాతవార్త:**

ఉన్నత విద్యాశాఖ కమీషనర్ ఆదేశానుసారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆలేరులో తెలుగు, ఇంగ్లీష్, ఫిజిక్స్ సబ్జెక్టులకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను గెస్ట్ లెక్చరర్లుగా పనిచేయడానికి అర్హులైన వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజారాం నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పిడుగుపడి జెర్సీ ఆవు మృతి

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**



ప్రమాదవశాత్తు పిడుగు పడి జెర్సీ ఆవు మత్యువాత పడింది. వివరాల ప్రకారం.... జమ్మికుంట మండలంలోని తెల్లవారుజామున పిడుగుపడి సూడి జెర్సీ ఆవు మృతి చెందింది. గ్రామానికి చెందిన కొమ్ము రమేష్ ఇటీవల వేరే రాష్ట్రం నుండి సూడి జెర్సీ ఆవును రూ. ఒక లక్ష 20వేలు చెల్లించి ఆవును కొనుగోలు చేసినట్లు బాధితుడు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ జీవనోపాధి కోసం జెర్సీ ఆవును కొనుగోలు చేసి కుటుంబాన్ని పోషించుకుంటానని భావించగా ప్రకృతి వైపరీత్యం కారణంగా పిడుగు పడి ఆవు మృతి చెందడంతో బాధిత కుటుంబం కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. రెక్కాడితే గాని డొక్కనిండని నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుడు రమేష్ గ్రామస్థులు, అధికారులను వేడుకుంటున్నారు.

# ఉప్పరపల్లి లో అండర్ గ్రౌండ్ బ్రిడ్జీ సమస్య పరిష్కారం చేయాలని వినతి

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలం ఉప్పరపల్లి గ్రామంలో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జీ నిర్మించడం వలన గ్రామ ప్రజలకు, రైతులకు చాలా ఇబ్బందులు పడుతున్నారని, అండర్ గ్రౌండ్ బ్రిడ్జీలో నీటి సమస్య, మిగిలిన నిర్మాణం పనులు తిరిగి ప్రారంభించాలని రైల్వే ఏడిఎన్ దృష్టికి తీసుకువెళ్లాలని వినతి పత్రం రాసి సంబంధిత రైల్వే అధికారి ఏపిడబ్ల్యూఐ నారాయణ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి గ్రామస్తులు పల్లె రాకేష్, ఏనుగుల సాధయ్య, చేగొండ గట్టయ్య, బైరి రమేష్, బైరి హంస రాజు, పులిపాక మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లపై దాడి చేయడం సిగ్గుచేటు

## -- హరీష్ వర్మ అప్పని

**వీణవంక, ప్రభాత వార్త:**



అకాల వర్షానికి ఖమ్మం జిల్లా తలకిందులుగా మారిన సందర్భంలో ప్రజలకు అండగా నిలిచేందుకు ప్రజాప్రతినిధులుగా నిరంతరం ప్రజలకు సేవ చేసే నాయకులు నేడు వారిని ఓదార్చే యాత్రలో భాగంగా ఖమ్మం వెళ్ళిన బిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, పువ్వాడ అజయ్ లపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తన్నీరు హరీష్ రావు టీం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు హరీష్ వర్మ అప్పని అన్నారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు ఓదార్చిన పరిస్థితుల్లో ఇలాంటి చిల్లర రాజకీయాలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని హెచ్చరించారు. దాడి నిర్వహించిన దుండగులపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# జమ్మికుంట రైల్వే స్టేషన్ లో అధికారుల అసమర్ధత, నిర్లక్ష్య ధోరణి వల్ల దక్షిణ్ ట్రైన్ రద్దు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట రైల్వే స్టేషన్ లో అధికారుల అసమర్ధత, నిర్లక్ష్య ధోరణి కారణంగా దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ రైలు రద్దయిందని బిజెపి ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు. జమ్మికుంట పట్టణంలో గత 30 సంవత్సరాలుగా దక్షిణ్ ట్రైన్ ఆగుతున్నప్పటికి రైల్వే అధికారుల నిర్లక్ష్యం వలన ఆ ట్రైన్ ఆగకుండా అవుతుందని, ఎందుకంటే ఆ ట్రైన్ రాత్రి సమయంలో 11.30 కి జమ్మికుంటకు చేరుకుంటుందని ఆ ట్రైన్‌లో రైల్వే ఉద్యోగులు ఎవరు ఉండడం సాధ్యం కాక టికెట్ కౌంటర్ గత కొన్ని రోజులుగా బంద్ చేసి రైల్వే టికెట్ ఇవ్వకుండా టికెట్ కౌంటర్ బంద్ చేసి ఆ సమయంలో ప్రయాణికులు ఎవరు రావడం లేదని, రైలు ఎక్కడం లేదని రైల్వే పై అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చి ఆ ట్రైన్ రద్దు అవడానికి కారణం అయ్యారని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయం పై రైల్వే స్టేషన్ మాస్టర్ ని సంప్రదించగా టెక్నికల్ ప్రాబ్లం ఉందని, ఆ విషయాన్ని మంత్రికి చెప్పి రెగ్యులర్ చేయమని ఉచిత సలహాలు ఇస్తున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కి విషయం తెలియజేసి ఆ ట్రైన్ ని పునరుద్ధరించాలని కోరడం జరిగిందని, ఆయన వెంటనే స్పందించి రైల్వే ఉన్నతాధికారులకు లెటర్ పంపడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని రైల్వే అధికారులు తప్పుడు ప్రచారం చేయడం శోచనీయమని ఆయన అన్నారు.



# ఎంపి గడ్డం వంశీకి వినతి పత్రం అందించిన గుండేటి

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండలం కొలనూర్ రైల్వే స్టేషన్ లో రైలు హాల్టింగ్ చేపించాలని, ఆజ్ని ఎక్స్‌ప్రెస్, కాగజ్ నగర్ ఎక్స్‌ప్రెస్, కరీంనగర్ తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైళ్ళు, కొలనూర్ రైల్వే గేటు వద్ద పై ఓవర్ బ్రిడ్జీ నిర్మాణం, ఓదెల, పోత్కపల్లి రైల్వే స్టేషన్ ల వద్ద పై ఓవర్ బ్రిడ్జిల నిర్మాణంతో పాటు అభివృద్ధి పనులకు కృషి చేయాలని పెద్దపల్లి ఎంపి గడ్డం వంశీకృష్ణ కు కొలనూర్ రైల్వే గేటు వద్ద పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ శాలువాతో సన్మానించి వినతి పత్రం అందజేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు తో కలిసి ఓదెల మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధికి పార్లమెంట్ లో చర్చిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం సతీష్, సామ రాజేందర్, పలకల సాగర్, అల్లువెల్లి రవీందర్, జంగం కొమురయ్య, గాజుల శివ శంకర్, ఆసరి పెద్ద ఎర్రయ్య, కోమర్ల మధుసూదన్, జంగ రాయమల్లు, బోయిని షేరాలు, తిరుపతి రెడ్డి, బైరి స్వామి, దొడ్డే స్వామి, రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# దిడ్డి కృష్ణ చూపు సజీవం

## నేత్రదానంతో ఇద్దరి అంధులకు చూపు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండల నివాసి నేత్రదాత దిడ్డి కృష్ణ (52) సోమవారం మృతి చెందగా కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు నరహరి, వెంకటేశ్వర్లు నేత్రదానం పై అవగాహన కల్పించారు. కుటుంబ సభ్యులు ఒప్పుకోవడం తో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్‌విపి టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్ర సేకరణ చేసి హైదరాబాద్ ఎల్‌విపి ఐ బ్యాంక్ కు పంపించారు. ఈ సందర్భంగా ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య వసంత, కూతురు సంధ్యలకు సహకరించిన ఆర్ఎంపి క్యాతం రవి, దిడ్డి సుధాకర్, దిడ్డి చరణ్ లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.



# శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో లక్ష బిల్వార్చన రుద్రాభిషేకం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడిలో శ్రావణ అమావాస్య సందర్భంగా అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో లక్ష బిల్వార్చన సహిత మహన్యాస పూర్వక రుద్రాభిషేకం ఆలయ అర్చకులు మండలేముల వేణుగోపాల శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని పూజా కార్యక్రమాన్ని కన్నుల పండుగగా వీక్షించారు.

## తుఫాన్ వరదల్లో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

-మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య



**తుంగతుర్తి, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త:** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తుంగతుర్తి మండలంలో పలు గ్రామాల్లో వరి, పత్తి పంటలు నీట మునిగాయని, రావులపల్లి, మానాపురం గ్రామాల మధ్యన యాదరాజుల చెరువు ఉప్పొంగి వరద రోడ్డు పై నుండి వెళ్లడంతో రోడ్డు పూర్తిగా తెగిపోవడం వలన రాకపోకలకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కేశవాపురం, వెలుగుపల్లి మధ్యలో ఉప్పొంగడం వలన ఆ గ్రామాలు ప్రజలకు రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నారని అన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇండ్లు కూలి పోయాయి అని, వరి, పత్తి పంట నీట మునిగిపోయాయి అని..అన్ని రకాలుగా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్, ఫాగింగ్ చేయించాలని సంబంధిత అన్ని డిపార్ట్మెంట్ అధికారులను అందుబాటులో ఉండే విధంగా మరోసారి ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, కేతిరెడ్డి గోపాల్ రెడ్డి, తునికి సాయిలు, లాకావత్ దశరథ, బానోతు సుధాకర్, కన్నెబోయిన ప్రసాద్, చింతకుంట్ల మనోజ్, గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో మహాలక్ష్మి యాగం

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 3:**



హాలియా మున్సిపాలిటీలోని స్వయం భూ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణమాసం చివరి రోజు సందర్భంగా శ్రీమహాలక్ష్మి యాగం నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం విశ్వక్సేన నారాధాన, వాసదేవ పుణ్యావాహచనం, నవగ్రహదేవత, అనంత నాగదేవత అభిషేకాలు నిర్వహించి అనంతరం మూల మంత్ర హోమాలు జరిపించడం జరిగింది. కార్యక్రమంలో గోవర్ధనం శ్రీరామాచార్యులు, స్థానాచార్యులు, రాఘవాచార్యులు, భక్త బృందం తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వక వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలి

: మున్సిపల్ చైర్మన్ రాజు




**చౌటుప్పల్, సెప్టెంబర్ 3 ప్రభాతవార్త** స్నేహపూర్వక వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మంగళవారం మున్సిపల్ కేంద్రంలో పోలీసు, రెవెన్యూ, విద్యుత్, అగ్నిమాపక, గణేష్ ఉత్సవ కమిటీలతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసుల నిబంధనల ప్రకారం ఉత్సవాలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్, తహశీల్దార్ హరిక్రిష్ణ, మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్ నాయక్, ఎంపిడిఒ ప్రమోద్‌కుమార్, ఎస్ఐ లక్ష్మయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులున్నారు.

# దెయ్యంగుండ్ల బాధితులను కాపాడిన నల్లగొండ జిల్లా పోలీసులు

డ్రోన్ కెమెరాల సహాయంతో గుర్తింపు
జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఆదేశాలతో రంగంలోకి..
రెస్క్యూటీంను అభినందించిన ఎమ్మెల్యే బాలునాయక్





**డిండి, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త**

సోమవారం వాగులో చిక్కుకున్న డిండి మండలంలోని దెయ్యంగుండ్లకు చెందిన చెంచులను రక్షించేందుకు పోలీసులు చూపిన చొరవ ఫలించింది. దీంతో వారు ప్రాణాలతో బయట పడ్డారు. చెంచులు వాగులో చిక్కు కున్నారన్న విషయం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకున్న రెవెన్యూ, పోలీస్ అధికారులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్రపవార్ ఈ విషయాన్ని తెలుసుకున్న వెంటనే పోలీసులకు సమాచారం అందించి తక్షణమే రంగంలోకి దిగి వారిని కాపాడాలని ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు సోమవారం రోజు చీకటి కావడంతో సహాయ చర్యలకు ఆటంకం కలిగింది. దీంతో మంగళవారం రోజు ఉదయాన్నే రెవెన్యూ పోలీస్ యంత్రాంగం డ్రోన్ సహాయంతో దయ్యం గుండు పై ఉన్నట్లు గుర్తించి సహాయక చర్యలు చేపట్టారు.తాడు సాయంతో 10 మంది చెంచులను సురక్షితంగా బయటకి తీసు కువచ్చారు అచ్చంపేట, దేవరకొండ పోలీసులు. ఈసందర్భంగా ఎంతో సాహ సోపేతంగా చెంచులను కాపాడాని పోలీస్ యంత్రాంగాన్ని, సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూటీంను డిజిపితోపాటు జిల్లా ఎస్పీ ్ర అభినందించారు. అదేవిధంగా చెంచులను బయటకు తీసుకొచ్చేంత వరకు అక్కడే ఉండి చేపట్టిన సహాయక చర్యలను దేవరకొండ, అచ్చంపేట ఎమ్మెల్యేలు నేనావత్ బాలునాయక్, చిక్కుడు వంశీకృష్ణలు పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఇరువురు ఎమ్మెల్యే పోలీసుల సహసాన్ని ప్రశంసించారు.

**రెస్క్యూటీంకు అభినందనల వెల్లువ...**

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోపాటు మహబూబ్ నగర్ జిల్లాలో గత రెండు రోజుల పాటు కురుస్తున్న భారీ వర్షాలకు దుందుభి వాగు ద్వారా వస్తున్నటువంటి భారీ వరదతో డిండి మండల కేంద్రంలోని డిండి ప్రాజెక్టు సోమవారం అలుగు పోసిన విషయం విధితమే. ప్రాజెక్టు డ్యాంపై నుంచి అలుగు పోతున్నాడంతో ప్రాజెక్టు దిగివ ప్రాంతమైన డిండి వాగు కూడా ఉధృతంగా ప్రవహిస్తోంది దీంతో మండల పరిధిలోని గోనబోయినపల్లి గ్రామ శివారులోని వాగు మధ్యలో ఉన్న రాతిబండ దయ్యం గుండుపై నివాసం ఉంటున్న పదిమంది చెంచులను వాగు వదులుతంగా ప్రవహిస్తుండడంతో కోన బోయినపల్లి గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు పోలీసులు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్నారు అయితే సోమవారం రోజు చీకటిపడడం తిరిగి వర్షం ప్రారంభం కావడంతో చెంచులను బయటకి తీసుకురావడానికి సహాయక చర్యలు చేపట్టడం ఇబ్బందికరంగా మారింది వాగు ఉధృతి పెరిగితే దయ్యం గుండు మునిగిపోయే ప్రమాదం ఉందని రెస్క్యూటీమ్ మంగళవారం రోజున పదిమంది చెంచులు వాళ్లతో పాటు చిన్న పాప కూడా ఉందని దయ్యం గుండు పై డ్రోన్ కెమెరా సాయంతో గుర్తించిన పోలీసులు తాడు సాయంతో సురక్షితంగా వారందరిని ఒడ్డుకు చేర్చారు. పోలీసుల రెస్క్యూ ఆపరేషన్‌ని ఎమ్మెల్యే నియోజకవర్గ గ్రామ ప్రజానీకం అభినందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఆర్డిఓ శ్రీరాములు, డిఎస్పి గిరిబాబు, సీఐ సురేష్, ఎస్ఐ రాజు,తహశీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో డానియల్,మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, రెస్క్యూ టీం పోలీస్ సిబ్బందిని అభినందించారు.

# గ్రామాభివృద్ధిలో గ్రామస్తుల భాగస్వామ్యం తప్పనిసరి

...ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి
...నాంపల్లి అభివృద్ధి పనులపై ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే సమీక్ష



**నాంపల్లి,3సెప్టెంబర్,ప్రభాతవార్త:** గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కిందిస్థాయినుండి గ్రామస్తులు అభివృద్ధిలో భాగస్వాములు కావాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.మంగళవారం మునుగోడు నియోజకవర్గంలోని నాంపల్లి మండల అభివృద్ధి పనులపై మండల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని విద్యుత్ సమస్యపై స్థానిక నాయకులతో చర్చించారు. మండలంలో విద్యుత్ లోవోల్టేజి సమస్యలు,రోడ్ల నిర్మాణాల పురోగతిని ఆయా శాఖల అధికారులను ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు.కొత్త రూట్లలో రోడ్ల నిర్మాణాలకు సంబంధించిన వివరాలు ఇవ్వాలని కోరారు.రోడ్ల నిర్మాణంలో నాణ్యత పాటిస్తూ అనుకున్న సమయంలో పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ అధికారులను ఆదేశించారు.గ్రామాభివృద్ధిలో భాగంగా ప్రజలను భాగస్వామ్యం చేయాలని,ఇందులో భాగంగా గ్రామ కమిటీలు వేయాలని , వాటిలో మహిళలకు స్థానం కల్పించాలని సూచించారు.కింది స్థాయినుండి పటిష్టమైన వ్యవస్థను తయారు చేస్తేనే గ్రామాలు త్వరితగదిన అభివృద్ధి చెందుతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ,మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా నిర్వహించుకోవాలి

:ఎస్ఐ డి.నర్సింహులు

**పెద్దఅడిశర్లపల్లి,సెప్టెంబర్03,ప్రభాతవార్త:**

మండలంలోని ప్రజలు గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ఎవరికి ఇబ్బంది కలిగించకుండా జరుపుకోవాలని గుడిపల్లి ఎస్ఐ డి.నర్సింహులు అన్నారు. వినాయక నవరాత్రుల సందర్భంగా మంగళవారం నాడు గుడిపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణంలోమండలంలోని 31 గ్రామ పంచాయతీలకు సంబంధించిన ప్రజాప్రతినిధులకు, గ్రామస్తులకు,యువజన సంఘాల సభ్యులకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్ఐ డి.నర్సింహులు మాట్లాడుతూ విగ్రహాలను తక్కువగా ఎత్తు ఉన్న వాటిని ప్రతిష్ఠించి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలని అన్నారు. మండపాలకు విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ అధికారుల అనుమతి పొందాలని సూచించారు.మండపాల వద్ద డిజెలకు ఎలాంటి అనుమతులు లేవని, మండపాల వద్ద రాత్రి వేళ ఇద్దరు వ్యక్తులు ఉండాలని అన్నారు.పోలీసు సూచనలు పాటించకుండా నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. వినాయక మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వాహకులు అప్రమత్తంగా సూచుకోవాలన్నారు.మండలంలోని ప్రశాంతమైన వాతావరణంలో గణపతి నవరాత్రులు జరుపుకోవాలని ఆయన కోరారు.



# హెచ్ఐవి రహిత సమాజ నిర్మాణానికి కృషి

### వైజిఆర్ కేర్ లింకు వర్క్ స్కీం సూపర్వైజర్ రజిని

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :*

హెచ్ఐవి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాలని, వైఆర్జికేర్ లింకు వర్కర్స్ స్కీం భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్ ఏరియాల ఇన్చార్జి సూపర్వైజర్ రజిని, లింక్ వర్కర్ పి.కిషన్లు అన్నారు. మంగళవారం పస్రా గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై ఐ, ఈ, సిల గురించి పసర చౌరస్తాలో అంగడి ప్రాంతంలో అవగాహన కలిపించి, డోర్ టు డోర్ విజిట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వైఆర్జికేర్ లింక్ వర్కర్స్ స్కీం సూపర్వైజర్ రజిని, లింక్ వర్కర్ టి.కిషన్లు మాట్లాడుతూ, హెచ్ఐవి నాలుగు మార్గాల ద్వారానే వస్తుందని అన్నారు. మొదట సురక్షితం కాని లైంగిక సంబంధాల వల్ల వస్తుందని, రెండు కలుషితమైన సూదులు ఇంజక్షన్ల ద్వారా వ్యాప్తి చెందుతుందని, మూడవది పరీక్షించని రక్త మార్పిడి వల్ల నాలుగు, హెచ్ఐవి తల్లి నుండి పుట్టబోయే బిడ్డకి ఈ నాలుగు మార్గాల ద్వారానే వస్తుంది అని అన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెచ్ఐవి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. ఒకవేళ హెచ్ఐవి గర్భిణీ శ్రీ అయితే తల్లి నుండి పుట్టబోయే బిడ్డకి హెచ్ఐవి ఎయిడ్స్ రాకుండా మందులు ఉన్నాయి అని అన్నారు. హెచ్ఐవి బాధితులను ప్రేమతో ఆదరిద్దాం వారిని వివక్షత చూపకూడదు వారిని వివక్షత చూపితే గవర్నమెంట్ జీవో ప్రకారం 5000 రూపాయలు జరిమానా మూడు నెలల వరకు బెయిల్ దొరకదు అని పసర



ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సరోజన, మాజీ ఉపసర్పంచ్ మోపిదేవి వెంకన్న, తండ కుమార్, గొట్టపర్తి సీతారాం, సూరారపు రాజు, కొప్పుల సూర్యనారాయణ, తాజుద్దీన్, గ్రామపంచాయతీ సిబ్బంది మరియు ఆశా వర్కర్ చంద్రకళ పాల్గొన్నారు.

# నిరంతరాయంగా విద్యుత్ అధికారుల సేవలు

### ప్రజల మన్ననలను పొందుతున్న విద్యుత్ అధికారులు

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :*

గోవిందరావుపేట మండలంలో గత మూడు రోజులుగా భారీ వర్షాలో 24/7 విద్యుత్ అధికారులు నిరంతరం సేవలందించారు. శనివారం సాయంత్రం పసర మొద్దులగూడెం, కర్లపల్లి గాంధీనగర్ ప్రాజెక్ట్ నగర్ పాపయ్యపల్లి, గ్రామాలలో 15 నిమిషాలపాటు విద్యుత్ సమస్య ఏర్పడింది. తక్షణమే పసర లైన్ ఇన్స్పెక్టర్ దండు రామచంద్రయ్య విషయం తెలుసుకొని, భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామాలలో తిరిగి వెంటనే విద్యుత్ సరఫరాను పునరిద్దించారు. డిటిఆర్ వద్దకు వెళ్లి ఫీజ్ బాక్స్ లో సమస్యను పరిష్కరించాలంటే ఐదు నుండి పది నిమిషాల సమయం పడుతుందని, గ్రామాలలో ట్రాన్స్ ఫార్మర్ దగ్గరికి వెళ్లి మరమ్మత్తులు చేయడానికి, కొంత సమయం పడుతుందని అన్నారు. భారీ వర్షాలు కురిసిన సమయంలో ట్రాన్స్ ఫార్మర్లలో పరిధిలోని ఎక్కువ అంతరాయాలు వస్తున్నాయని, లైన్ ఇన్స్పెకస్టర్ రామచంద్రయ్య అన్నారు. ఇది స్వల్ప కాలం అంతరాయం తప్ప విద్యుత్ కోతలు కావని సరఫరా నిలిచిపోయిన చోటకు వెళ్లి సరి చేసేందుకు కొంత సమయం పడుతుందని అన్నారు. మండలంలోని 18 గ్రామాల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ఏ కాలమైనా సరే విద్యుత్ అంతరాయం ఎక్కడ కలిగినా చరవాణిలో సమస్య చెప్పగానే వెంటనే స్పందిస్తున్నామని విద్యుత్ అంతరాయం ఉన్న చోట సమస్యని వెంటనే పరిష్కరిస్తున్నామన్నారు. గత పోయిన సంవత్సరం జులై 27న వరద బీభత్సవానికి కొన్ని కోట్ల నష్టం వాటిల్లిన ఒకపక్క మరమ్మత్తులు చేస్తూనే మరోపక్క ప్రజలకు కరెంటు విషయంలో ఎలాంటి అంతరాయం కలగకూడదని పటిష్టమైన చర్యలు తీసుకుంటూ పనులు



తక్కువ సమయంలోనే ముగించామన్నారు. గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న వానలకు సైతం వెనుకడుగు వేయకుండా అక్కడక్కడ స్తంభాలు విరిగిన, ట్రాన్స్ ఫార్మర్లు మునిగి, వైర్లు తెగి ఎన్నోచోట్ల విద్యుత్ అంతరాయం కలిగి విద్యుత్ అధికారులు వాళ్ల ప్రాణాలను పణంగా పెట్టి అంతరాయం ఉన్నచోట పనులను చక్కబెట్టి ప్రజల మన్నలను పొందినారు. ఈ కార్యక్రమంలో ఏఈదేవ్ సింగ్, లైన్ ఇన్స్పెక్టర్ దండు రామచందర్, మల్లారెడ్డి, లైన్మెన్స్ ధీర్ కుమార్ రెడ్డి, రాజేష్, బిక్షపతి, సోమిరెడ్డి, ప్రభాకర్, మధు సురేందర్ రెడ్డి, విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఆర్బీఐ 90క్విజ్ గోడపత్రిక విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 3 ప్రభాతవార్త :*

ఆర్బీఐ ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఆర్బీఐ 90క్విజ్ నిర్వహిస్తున్నట్లు దీనికి సంబంధించిన గోడపత్రికను కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ క్విజ్లో పాల్గొనడానికి అర్హులుగా యూనివర్శిటీలలో, కళాశాలలో ప్రస్తుతం డిగ్రీ చదువుతున్న 25సం.లలోపు విద్యార్థులు అర్హులు అని, ఆసక్తిగల విద్యార్థులు క్యూఆర్ కోడ్ ద్వారా ఇద్దరు టీమ్గా పేర్లు నమోదు చేసుకోవాలని వరంగల్ ఆర్బీఐ అధికారి మహమ్మద్ అలీబాబా తెలిపారు. క్విజ్ మొత్తం జాతీయస్థాయిలో నాలుగు రౌండ్లు ఉంటాయని, మొదటి రౌండ్ ఆన్లైన్లో ఉంటుందని, మొదటి రౌండ్లో ఉన్నతశ్రేణి పెర్ఫార్మన్స్ చూపిన టీంలు రెండవ రౌండ్ రాష్ట్రస్థాయిలో ఆఫ్లైన్లో పాల్గొనాలని, రాష్ట్రస్థాయిలో అత్యంత ప్రతిభ చూపిన టీంలకు మూడవ రౌండ్ ఆఫ్ లైన్ జోనల్స్థాయిలో ఉంటుందని, జోనల్స్థాయిలో ప్రతిభ చూపిన టీంలకు ఆఫ్లైన్లో జాతీయస్థాయిలో ఉంటుందని, జాతీయ స్థాయిలో విజేతలకు మొదటి బహుమతిగా రూ.10లక్షలు, రెండవ బహుమతిగా రూ.8లక్షలు, మూడవ బహుమతిగా రూ.6లక్షలు గెల్చుకోవచ్చునని మిగతా వారికి పార్టిసిపేట్ సర్టిఫికేషన్ అందుకోవచ్చునని తెలిపారు. రెండు, మూడు, నాల్గవస్థాయి టీంలకు రవాణా, వసతి ఖర్చులు ఆర్బీఐ భరిస్తుందని, మరిన్ని వివరాలకు వెబ్సైట్లో చూడవచ్చునని, వరంగల్ ఆర్బీఐ అధికారి మహమ్మద్ అలీబాబా, లీడ్బ్యాంక్ ఆఫీసర్ హవేలీ రాజు, రవి, ఫైనాన్షియల్ లిటరసి క్రెడిట్ కౌన్సిలర్ భాస్కర్ ఉన్నారు.

## హత్యాచారాలను అరికట్టడంలో ప్రభుత్వాలు విఫలం

*ఎడ్యుకేషన్ కేయూ, సప్టెంబరు 3 ప్రభాతవార్త :*


దేశంలో వివిధ రాష్ట్రాలలో విద్యార్థినీలపై, స్త్రీలపై జరుడగుతున్న అత్యాచారాలను, హత్యలు, వేధింపులు అరికట్టి వారికి రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని తెలంగాణ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ డా.దుబ్యాల శ్రీనాథ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. మంగళవారం సాయంత్రం కేయూలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కలకత్తాలోగల ఆర్జి కార్ ఆస్పత్రిలో ట్రైనీ వైద్యురాలుపై జరిగిన హత్యాచార ఘటన కారకులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ కాకతీయ మెడికల్ కాలేజీ విద్యార్థులు, కేయూ విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించి కేయూ మొదటి గేట్ ముందు నిరసన వ్యక్తంచేశారు. అనంతరం హత్యాచారానికి గురైన మౌమితకు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. కార్యక్రమానికి యూనివర్శిటీ రీసెర్చ్ స్కాలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హుస్సేన్నాయక్, పీడీఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, డీఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు శ్రావణ్కుమార్, పీడీఎస్యు కేయూ అధ్యక్షులు మర్రి మహేష్, బీఎస్ఎఫ్ కెయు ఇన్చార్జి బొట్ల మనోహర్, వివిధ విద్యార్థిసంఘాల నాయకులు సంఘీబావం తెలిపి ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో కేఎంసీ జూనియర్ డాక్టర్లు డా.లోకేష్, డా.కశ్యాబ్, డా.కావ్య,డా.నిఖిల్, డా.దివ్య, డా.అష్రాఫ్, డా.అమిత్, డా.భవ్య, డా.నవనీత్, కేయూ రిసెర్చ్ స్కాలర్స్ మాదాసి రమేష్, జి.సుమన్, విద్యార్థిసంఘాల నాయకులు, శివ, అశోక్, తిరుపతి, శ్రీనాత్, సంగీత, అనూష పాల్గొన్నారు.




## దూషించిన ఉపాధ్యాయుని తొలగించాలి

*భీమదేవరపల్లి, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులను దూషించిన ఉపాధాయుని వెంటనే తొలగించాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ప్రభాతవార్తకు ప్రెస్ నోట్ ద్వారా తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ మండలం పాలమాకుల కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులను వాసన వస్తుందని బూతులు తిడుతూ వేధించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత గిరిజన పాఠశాలలో గత



75 సంవత్సరాల నుండి ఇప్పటివరకు చదువుకునే స్వేచ్ఛ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ బీసీ ఎస్టీ ఎస్సీ గురుకుల పాఠశాలలో హాస్టల్లో విద్యను అభ్యసించే విద్యార్థులను ప్రోత్సహిస్తూ మౌలిక సౌకర్యాలను విద్యార్థులకు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## చిన్ననాటి మిత్రునికి ఆర్థిక సహాయం

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 03, ప్రభాతవార్త :*



పసర జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1988-89 టెన్త్ క్లాస్ చదివిన విద్యార్థులలో పసర గ్రామానికి చెందిన తోటి విద్యార్థి అయిన కంచర్ల లక్ష్మీనారాయణ అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో.. మంగళవారం తోటి విద్యార్థులందరూ కలిసి 50 వేల రూపాయల ఆర్థిక సాయాన్ని కంచర్ల లక్ష్మీనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్ననాటి మిత్రులు, రెడ్డి కరుణాకర్ రెడ్డి, శ్యామల సమిరెడ్డి, సిగ్గుజు రవీంద్ర చారి, బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, కొత్త సుధాకర్ రెడ్డి, మిడుదల వెంకన్న, బుర్ర నరేందర్, జిట్టబోయిన అయోధ్య, హైమా వాణి, విజయ వర్ధం సాంబశివరావు, చిట్యాల సోమిరెడ్డి, చిన్ననాటి క్లాస్మెంట్ల అందరి సహకారంతో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తక్షణ ఆర్థిక సహాయంపై కుటుంబ సభ్యులు, గ్రామస్తులు మిత్ర బృందం వారికి అభినందనలు తెలిపారు.

## మహిళా సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

*శాయంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

శాయంపేట మండల కేంద్రానికి చెందిన సాయిబాబా పొదుపు మహిళా సంఘం సభ్యురాలు వల్పదాసు స్వరూప కుమారుడు ప్రశాంత్ ఇటీవల రోడ్డు ప్రమా దంలో మృతి చెందాడు.వి షయం తెలుసుకున్న తోటి సంఘం సభ్యులు మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం



మృతుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.సంఘం సభ్యులంతా పదివేల నగదు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు చిందం నిర్మల, సామల కవిత, బాసాని వనమాల, ధనలక్ష్మి, వంగాల రజిత, రాధాబాయి, శ్రీజ, రమ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

వెంకటాపూర్ పీహెచ్‌సీ డా. శ్రీకాంత్



**వెంకటాపూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** పరసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వెంకటాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. చీర్ల శ్రీకాంత్ అన్నారు. మండలంలోని జవహర్‌నగర్, రామంజపూర్, అడవిరంగాపూర్ గ్రామాల్లో వైద్య శిభిరాలను ఏర్పాటు చేసి 152 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి రక్త పరీక్షలు చేసి మందు లను అందజేశారు. అనంతరం ఇంటింటికి తిరిగి ఫీవర్ సర్వేను చేపట్టారు. ఈ సందర్భంగా డా. శ్రీకాంత్ మాట్లాడుతూ వర్షాకాలం సందర్భంగా గత కొన్ని రోజుల నుంచి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ఇంటి పరిసరాలలో నీరు నిలువ లేకుండా చూసుకోవాలని అన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా లేకుంటే దోమలు విపరీతంగా పెరిగి డెంగీ, మలేరియా వంటి వ్యాధులు సోకుతాయని, సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా జ్వరం బారిన పడితే వెంటనే ఆసుపత్రి లోని వైద్యులను సంప్రదించాలని, అక్కడ కూడా తగ్గకుంటే పీహెచ్‌సిలోని వైద్యులకు చూపించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట డా. చందన, డా. సంఘమిత్ర, డా. భవ్య, హెఛ్‌వి పుష్పకుమారి, ఏఎన్‌ఎంలు స్వర్ణలత, ఫాతిమా, కనకలక్ష్మీ, సుశీల, శోభారాణి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

## పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు



**వెంకటాపూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలం లోని నర్సింగాపూర్ ప్రాథమిక పాఠశాలను లక్ష్మీదేవిపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కూల్ రికార్డులైన విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిష్టర్లను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం ను పరిశీలించారు. పాఠశాల భవనం శిథిలమై వర్షానికి కురుస్తుండటంతో భవనాన్ని పరిశిలించారు. పాఠశాల భవనం గురించి ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు రెగ్యులర్‌గా పాఠశాలకు వచ్చేలా చూడాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్డీ. సర్వర్ అహ్మద్, అంగన్‌వాడీ టీచర్ సరోజన తదితరులు ఉన్నారు.

# దెబ్బతిన్న పంటలు..నష్టాల్లో రైతన్నలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

భారీ వర్షాలతో పంటలు దెబ్బ తినడంతో తీవ్రంగా నష్టపోయామని మండలంలోని పలు గ్రామాల రైతులు వాపోతున్నారు. గతంలో ఎన్నడూ లేని విదంగా మండలాల్లో రెండు రోజుల పాటు కుండపోత భారీ వర్షాలతో వాగులు వంకలు పొంగి ప్రవహించాయి. చెరువుల కుంటలు మత్తలిపోయాక ఎటు చూసినా వరద ప్రవాహం కనిపించింది.

**పత్తి పంటకు అపార నష్టం..**కాగా మండలంలో పత్తి పంటకు అపార నష్టం వాటిలిందని రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా బాపునగర్, శంకరం తండా, జల్లి లింగగిరి తదితర గ్రామాల్లో పత్తి చెట్లని నేలకు ఒరిగాయన్నారు. ఈ గ్రామాల్లో ముందస్తుగా వేసిన పత్తి పంట ఏపుగా ఎదిగి కాత పూతకు వచ్చిందన్నారు. మరికొద్ది రోజుల్లోనే మొదటి పంట చేతికందే తరుణంలో భారీ వర్షాలు తమ ఆశలను ఆడియాశలు చేశాయన్నారు. శంకరం తండాలో భాగవత్ మోహన్ బాదావత్ శోభన్ జాటోతుబుల్లు అజ్మీరా రవి సక్కు భాను రవి మల్లు ఈ రియా తదితరులు పత్తి పంట పూర్తిగా నేలకొరిగింది అన్నారు. దీంతో పెట్టుబడి చేతికి రాక లక్షలు నష్టపోయామన్నారు.


**పొల్లాల్లో ఇసుకమేటలు...**కాగా మండలంలోని పలు గ్రామాల్లో వరి పొలాల్లో ఇసుక బేటలు నిండిపోవడంతో పంట తీవ్రంగా దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జల్లి అమినాబాద్ చెన్నారావుపేట, ఎల్లాయిగూడెం, ఖాదర్‌పేట తిమ్మరాయిని పహాడ్ పాపయ్యపేట వంటి గ్రామాల్లో నష్టం జరిగిందన్నారు.



**సర్వే చేపట్టి ప్రభుత్వం ఆదుకోవాలి...**కాగా భారీ వర్షాలతో పంటలు దెబ్బతినందున ప్రభుత్వం దీనిపై సర్వే చేపట్టాలని పలు రైతులు కోరుతున్నారు. అలాగే రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేశ్



**వెంకటాపూర్, ఆగస్టు 3, ప్రభాతవార్త :** నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం తన జీవితం అంకితం చేసి మంత్రి సీతక్కను విమర్శిస్తే ఊరుకునేది లేదని వెంకటాపూర్ మండల యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేశ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ములుగుకు వచ్చిన ఇంచార్జీ మంత్రులు, నాయకులు ఓట్లు అవసరం అయిపోయాక ఇటువైపు తొంగిచూడటం లేదని ఆయన అన్నారు. ప్రకృతి విలయతాండవం చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు కనీసం ఇటువైపు రాకుండా తమకేమి పట్టనట్లు ఉన్నారని తెలిపారు. మంత్రిగా ఉన్నా సీతక్క ప్రతి రోజు ములుగు నియోజకవర్గం లో తిరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా అధికారు లతో సమీక్షలు సమావేశాలు నిర్వహిస్తూ చర్యలు తీసుకుంటున్నారని, అలాంటి గొప్ప నాయకురాలును బిఆర్ఎస్ నాయకులు విమిర్శిస్తే ప్రజలు ఊరుకోరని వెంకటేశ్ తెలిపారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి



దుగ్గొండి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని ఎంపీడీఓ డాక్టర్ అరుంధతి అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం రుచికరంగా అందేవిధంగా చేయాలన్నారు. పాఠశాల ఆవరణను నీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. కాగా ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించారు. పాఠశాల ఆవరణ ముందు నీరు ఆగకుండా చూడాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఆవరణలో ఉన్న గడ్డి మొక్కలను తొలగించే విధంగా చేయాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది డ్రైనేజీ కాలు వలను పరిశుభ్రంగా ఉంచుకుని విధంగా చేయాలన్నారు. నీరు ఆగిన చోట దోమలు రాకుండా అయిల్ బాల్స్ వేయాలన్నారు. చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయవద్దన్నారు. అనంతరం బీసీ హాస్టల్లో విద్యార్థులతో మాట్లాడారు. ఈ వర్ష కాలంలో వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించా లన్నారు. అన్నం తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలన్నారు. అనంతరం హాస్టల్లో విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 52మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పలు అంశాలపైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ రాజ్, డీటి ఉమారాణి, సూపర్డెంట్ రవికుమార్, ఎంపీఓ శ్రీధర్ గౌడ్, పిహెచ్‌ఓ సలోమి, హెచ్‌ఈఓ సాంబయ్య, ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, మిషన్ భగీరథ ఏఈ మంగిలాల్ నాయక్, వార్డెన్ రాకేష్, పిహెచ్‌ఎన్ మనోజ, స్టాఫ్ నర్సు సబిత, సూపర్వైజర్ సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బస్సు పాసులు రెన్యువల్ చేసుకోవాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

దివ్యాంగులు, వికలాంగులు ఆర్టీసీ బస్సు పాసులను రెన్యువల్ చేసుకోవాలని టిజిఎస్ఆర్, టిసి నర్సంపేట డిపో మేనేజర్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. చెన్నారావుపేట, పాత ముగ్ధంపురం గ్రామాల దివ్యాంగుల, వికలాంగుల రెన్యువల్ చేయుటకు బుధవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు స్థానిక గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించనున్నట్లు తెలిపారు. రెన్యువల్ కొరకు సదరన్ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక ఫోటో, 50రూపాయలు తీసుకురావాలన్నారు. మహిళా వికలాంగులు కూడా తప్పకుండా రెన్యువల్ చేసుకోవాలని వారికి డీలక్స్ బస్సులో హాఫ్ టికెట్ మరియు పట్టణ ప్రాంతంలో ఉచిత ప్రయాణం ఉంటుందని తెలిపారు.

## కోనాపురం కళాకారుడికి గద్దర్ అవార్డు బహుకరణ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

మండలంలోని కోనాపురం గ్రామానికి చెందిన కళాకారుడు తాళ్ల సునీలకి గద్దర్ అవార్డుకు ఎంపికయ్యారు. బాల్యం నుండే కలలు గేయ రచితపై మక్కువ పెంచుకున్న సునీల్ కలనే నమ్ముకుని అంచలంచెలుగా ఎదిగారు. ఇప్పటికే తెలంగాణ సాంస్కృతిక సారధి నర్సంపేట టీం లీడర్‌గా, జిల్లా కోఆర్డినేటర్‌గా ఎనలేని సేవలు ఇంతకాలం కళారంగానికి అందిస్తూ పాట మీద మమకారంతో గద్దర్ అన్నను స్ఫూర్తిగా తీసుకొని చాలామంది కళాకారులను వెలుగులోకి తీసుకోచ్చారు. ఈ మేరకు తొర్రూర్‌లో గిద్దె గళం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రొగ్రాంలో గద్దర్ అవార్డును కళాకారుడు సునీల్‌కు బహుకరించారు. అలుపెరగకుండా పాటతో పయనమై జిల్లాకే పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చిన ఎందరో కళాకారులకు ఆదర్శంగా నిలుస్తున్న తాళ్ల సునీల్‌కు గద్దర్ అవార్డు రావడం పట్ల పలువురు ప్రశంసలు కురిపించారు. ఈ స్థాయికి రావడానికి తనకు ప్రోత్సాహాన్ని అందించిన కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత డాక్టర్ పసునూరి రవీందర్‌కి, సినీ గేయ రచయిత వరంగల్ శ్రీనివాప్‌కి, మిల్లపల్లి సురేందర్‌కి, అంబటి శ్రీనివాస్‌కి, యోచన తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

చెన్నారావుపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని జెడ్పి సీఈవో, ఇన్చార్జి డిపిఓ రామ్ రెడ్డి అధికారులకు ఆదేశించారు. మండల కేంద్రంలోని జోజిపేట గ్రామ పంచాయతీని మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలోని ఈనెల చివరికల్లా ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియను జాబ్ ఏం చెయకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం సీజనల్ దోమలతో వ్యాధుల బారిన పడకుండా ప్రతి గ్రామ పంచాయతీలలో శానిటేషన్ పూర్తి చేయాలని అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీవాణి, కార్యదర్శి నరసింహ రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆపద్బాంధవులు....ఆ అధికారులు





వాగు సాహసం చేసిన ముగ్గురు అధికారులు

డెంగ్యూ జ్వరపీడితులకు వైద్యం చేసిన డా. అప్పయ్య

ఆ రెండు గ్రామాల ప్రజలకు నిత్యవసర సరుకులు పంపిణీ

ములుగు కలెక్టర్ ఆదేశాలతో కదిలిన అధికారులు

ఇంకా పొంగి ప్రవహిస్తున్న జంపన్నవాగు

వారం వరకు వాగు దాటవద్దని కలెక్టర్ ఆదేశాలు

ఏం కావాల్సినా పడవ ద్వారా పట్టుకొస్తాం

**మేడారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** జలదిగ్బంధంలో చిక్కుకున్న ఆ గ్రామస్థులను ఆదుకోవడం ఈ అధికారుల లక్ష్యంగా ఉంది. ఆపద్బాంధవులు ఈ అధికారులు. ప్రజలకు సాయం చేసేందుకు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పడిగాపురం, ఏలుబాక గ్రామాలు జలదిగ్బంధంలో ఉన్నాయి. డిఎంఅండ్ హెచ్ఓ డా. అప్పయ్య, తహసీల్దార్ తోట ర వీంధర్, ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి ధర్మేంధర్ ఈ నలుగురు అధికారులు కలిస ఉధృతంగా ప్రవహిస్తున్న జంపన్నవాగును దాటారు. రెండు గ్రామాలను చేరుకున్నారు. గ్రామాల్లో డెంగ్యూ జ్వరం బాగా ప్రబలివుంది. గ్రామస్తు లంతా మంచం పట్టారు. జ్వర పీడితులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అధైర్య పడవద్దని చెప్పారు. అదే విధంగా ఇంటింటికి సరిపడే వంట సరుకులను తహసీల్దార్, ఎస్ఐలు పంపిణీ చేశారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. వర్షం తగ్గేంత వరకు వాగు దాటవద్దని గ్రామస్తులకు సూచించారు.మరొక వైపు కొంగల మడుగు దాటనీయడం లేదు. గ్రామం చుట్టూ వాగులు వరదలతో ప్రవహిస్తున్నాయి. ధైర్యం చేసి ఈ ముగ్గురు అధికారులు వాగు దాటారు. రెండు గ్రామాల సందర్శించి ప్రజలకు ధైర్యం చెప్పారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ ముగ్గురు అధికారులు గ్రామాలను సందర్శించారు. అధికారుల సహాయ చర్యలకు గ్రామస్తులుహర్షం వ్యక్తం చేశారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలంలో ఈ రెండు గ్రామాలు వర్షాలు కురిస్తే చాలు బయటకు వెళ్లలేని పరిస్థితులున్నాయి.




## అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆర్థిక బరోసా

ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ అండ

నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి



**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటూ అండగా ఉంటుందని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి మాజీ జెడ్పి చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని శంకారాజుపల్లి గ్రామానికి చెందిన తీగల ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న నాగజ్యోతి వారి కుటుంబాన్ని మంగళవారం సందర్శించి చంద్రయ్య ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని రూ. 5 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన తాటిపల్లి సురేష్ బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధ పడుతుండగా, అతనిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 3 ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఏటూర్‌నాగారం మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సప్పిడి రాంనర్సయ్య జ్వరంతో బాధ పడుతుండగా వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, సీనియర్ నాయకులు తమ్ము మల్లారెడ్డి, పీఎసిఎస్ చైర్మన్ కూనూరు అశోక్ గౌడ్, మాజీ సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, పీఎసిఎస్ డైరెక్టర్ మాదరి రామయ్య, కుమ్మరి చంద్ర బాబు, కాళ్ల రామకృష్ణ, దేవులపల్లి సమ్మయ్య, అల్లంల చంటి, చామర్తి మనోజ్, సాయి, హరిశంకర్, నబి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సిగ్రామాల్లో వైద్య శిభిరాలు

ప్రజలు విషజ్వరాల పట్ల అప్రమత్తంగాఉండాలి.

మెడికల్ అఫీపర్ అభినవ్



**ప్రభాతవార్త కన్నాయిగూడెం** మండలంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ అధికారి అభినవ్ అద్వర్యంలో కన్నాయిగూడం,చింతగూడెం గ్రామల్లో ఇంటింటి జ్వర సర్వే చేసి,వైద్యశిభిరాలు నిర్వహించారు.అయా గ్రామాల్లోని జ్వరాలతోభాదపడుతున్నా వారికి మలేరియా,రక్తపరిక్షలు నిర్వహించి తగిన మందులు అందజేసినారు.అనంతరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ అఫిసర్ అభినవ్ మాట్లాడుతూ మండలంలో ప్రజలు విషజ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.జ్వరం మూడు రొజులలో తగ్గుకపోతే వెంటనే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాధి నిర్ధారణ పరిక్షలు,చేయించుకోని తగిన వైద్యం చేయించుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే కాచి చల్లార్చినా నీరును మాత్రమే త్రాగలని అన్నారు. దోమల భారిన పడకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమణకూమారి,అస్పిరేషనల్ బ్లాక్ కోఅర్డినేటర్ రవిస్,ఎఎన్ఎంలు మంజువని,లత ఆశ కార్యకర్తలు పాల్గోన్నారు.

## సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో వైద్య పరీక్షలు

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ ఆశ్రమ గురుకుల పాఠశాలలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు.అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.45మంది వివిధ రకాల సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు.జ్వర పీడితుల నుండి రక్త నమూనాలు సేకరించారు.అలాగే గ్రామానికి చెందిన ఒక వ్యక్తికి డెంగ్యూ జ్వరం నిర్ధారణ కావటంతో దోమల మందు పిచికారి చేశారు.ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ సరోజ మాట్లాడుతూ గ్రామస్తులు తమ ఇంటి పరిసరాలలో దోమల నివారణకు చర్యలు తప్పకుండా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జయలక్ష్మి, వైసన ప్రిన్సిపల్ గ్లోరీ, సిహెచ్ఓ భద్రయ్య, హెల్త్ సూపర్‌వైజర్ రామెల్, వైద్య సిబ్బంది, శివాజీ, సురేందర్, ఆశా కార్యకర్తలు వసుమతి, మాధవి, శ్రీలత, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్లో విద్యార్థులకు వైద్య సేవలు

*నర్సంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

పట్టణంలోని ప్రభుత్వ బీసీ హాస్టల్‌తో పాటు ఎన్‌టిఆర్ నగర్, మార్కెట్ రోడ్డులో ఉన్న బాలికల హాస్టల్, పాఖాల రోడ్డులో ఉన్న హాస్టళ్లలోని విద్యార్థులకు మంగళవారం ఉచిత వైద్య సేవలు అందించారు. బాంజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ అరుణ్, డా.శ్రావణ్‌లు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు. జిల్లా డిప్యూటి డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణలో వైద్య శిబిరాలు నిర్వహించారు.



## పుట్టినరోజు వేడుకకు హాజరైన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి



**నెక్కొండ, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త** నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామానికి చెందిన చిదరాల ప్రశాంతి నరేష్ కుమార్ కూతురు వైష్ణవి ప్రథమ పుట్టినరోజు వేడుకకు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరైనారు.పుట్టినరోజు జరుపుకుంటున్న వైష్ణవికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అలంకాని పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వాషింగ్‌టన్ తెలంగాణ అసోసియేషన్ సేవలు అభినందనీయం

ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ





**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:** వాషింగ్‌టన్ తెలంగాణ అసోసియేషన్ సేవలు అభినందనీయమని ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (నార్త్ ) వాషింగ్ టన్ తెలంగాణ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో రూ. 1 లక్షా 40 వేల విలువగల 20 డ్యుయల్ డెస్క్ బేంచ్‌లను పాఠశాలకు అందజేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఎస్పి పాల్గొని మాట్లాడుతూ వాషింగ్‌టన్ తెలుగు అసోసియేషన్ ఈ పాఠశాల విద్యార్థుల అవసరాలను దృషిలో పెట్టుకొని డ్యుయల్ డెస్క్ బెంచ్‌లను అందజేయడం అ భినందనీయమని ప్రశంసించారు. పాఠశాల విద్యార్థుల ఈ వనరులను ఉపయోగించు కొని క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని సూచిం చారు. దాతల సహకారంతో పాఠశాలను మరింత అభివృద్ధి చేయా లని ఆకాక్షించారు. విద్యార్థుల అభ్యాసన ప్రగతిని పరిశీలించి ఈ సందర్భంగా వారిని అభినందించారు. విద్యార్థలు క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థానం పొంది తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అసోసియేషన్ బాధ్యులు పన్యాల నాగార్జునరెడ్డి, రాజేష్, గిరీశ్‌రావు, అలినేని, నితీష్ కుమార్, బద్దం సుదర్శన్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు చెన్నకేశవలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టితో చేసిన గణేష్ విగ్రహాలను వినియోగించాలి

**పర్యావరణ కాలుష్య నియంత్రణకు సహకరించాలి : జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**



**జనగామ టౌన్, ప్రభాతవార్త :** వినాయక చవితి పండుగ పురస్కరించుకుని ప్రజలు మట్టి వినాయకుడి ప్రతిమలనే వినియోగించాలని, కాలుష్యనియంత్రణకు సహకరించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా విజ్ఞప్తి చేవారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాలతో ఉన్న ప్రతిమలను వినియోగించరాదన్నారు. జలవనరులు, జీవరాశులు కాలుష్యానికి గురవుతున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితోచేసిన విగ్రహాలను పూజించి చెరువులను, జలవనరులు కలుషితం కాకుండా చూడాలని, జలజీవరాశులను కాపాడుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా 8అంగుళాల మట్టి గణపతి ప్రతిమలను కాలుష్యంమండలి అందించనున్నదని, జిల్లాకు రెండువేల మట్టివిగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి జిల్లా అధికారిని ఆర్.సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

# ఛాయాచిత్ర సిత్రాలు

**గూడూరు, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

ఫోటోగ్రఫీపై ఉన్న మక్కువను, ఆసక్తిని కొంత మంది ఫోటోగ్రాఫర్లు సమయానుకూలంగా ప్రదర్శిస్తూ తమ నైపుణ్యాన్ని చాటుకునే ప్రయత్నం చేస్తుంటారు. తమకు యాదృచ్ఛికంగా ఎదరయ్యే దృశ్యాలను పది మందిని అబ్బురపరచే, ఆలోచింప జేసే విధంగా, సంభ్రమాశ్చర్యాలకు గురి చేసే విధంగా తమ కెమెరాలలో బంధించి ఛాయాచిత్రాలుగా మనకు అందిస్తుంటారు. ఫోటోగ్రఫీ ద్వారా అలాంటి ఎన్నో దృశ్యాలను, అద్భుతాలను మనం నిత్య జీవితంలో చూస్తూనే ఉంటాం. అందులో ఇవి కూడా మనకు ప్రత్యేకమైన ఫోటోలుగా చెప్పుకోవచ్చు. ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సందర్భోచితంగా ఇద్దరు ఫోటోగ్రాఫర్లు వేరువేరు సందర్భాల్లో తీసినవి ఈ రెండు ఫోటోలు. ఒకరు మేఘాలలో మెరుపులను తన కెమెరాలో బంధించే ప్రయత్నం చేయగా మరొక అనుభవమున్న ఫోటోగ్రాఫర్ నీటిలో ప్రతిబింబిస్తున్న ఆలయాన్ని (రెఫ్లెక్షన్ ఫోటో) తన మొబైల్ కెమెరాలో బంధించారు. ఈ రెండు ఫోటోలను చూసే వారిని ఎవరినైనా ఇట్టే ఆకర్షిస్తాయనడంలో అతిశయోక్తి లేదు. రెండు రోజుల క్రితం రాత్రివేళ భారీ వర్షం కురుస్తున్న సమయంలో కనురెప్పపాటుకు కూడా అందని పిడుగును పోలిన మెరుపును స్థానిక ఫోటోగ్రాఫర్ సురేష్ తన కెమెరాలో బంధించగా వర్షపు నీటిలో ప్రతిబింబిస్తున్న స్థానిక శ్రీ లక్ష్మీనారాయణస్వామి ఆలయాన్ని తన ఫోటోగ్రఫీ నిపుణతతో గూడూరుకు చెందిన కేంద్ర ప్రభుత్వ ఉన్నతస్థాయి ఉద్యోగి బాసాని సతీష్‌కుమార్ మొబైల్ కెమెరాలో బంధించాడు. ఆయన రెండు రోజుల క్రితం ఆలయాన్ని సందర్శించిన సమయంలో ఈ దృశ్యాన్ని ఫోటో రూపంలో ఆవిష్కృతం చేసారు. మొత్తానికి రెండు వేరు వేరు సందర్భాల్లో తీసిన ఈ రెండు ఫోటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి.





# ప్రతి గ్రామంలో శానిటేషన్ చెయ్యాలి

**-జెడ్పి సీఈఓ విద్యలత**



**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:**

మండల కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన జెడ్పి సీఈఓ విద్యలత గోపాలపూర్ ఆరోగ్య కేంద్రం, సబ్ సెంటర్లను, పలు గ్రామాలను సందర్శించి గ్రామాలలో రోడ్లపై నీళ్లు నిలవకుండా చూడాలని, నీళ్ల నిలిచిన చోట బాల్స్ లాంటివి ఏర్పాటు చేసి బ్లీచింగ్ పౌడర్‌తో పిచికారి చేయాలని అన్నారు. అలా చెయ్యని యెడల డెంగ్యూ, మలేరియా దోమల వ్యాపించి గ్రామాల వైపు వస్తాయని, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తాయని ఈ సందర్భంగా అన్నారు. కేజీబీవీ టీఎస్ డబ్ల్యూఆర్ఎస్ దగ్గర పీచ్చీ మొక్కలు ఇతర మొక్కలను తొలగించిన పనులను పర్యవేక్షించారు. వాటిని పూర్తిగా బ్లీచింగ్ పౌడర్‌తో పిచికారి చెయ్యాలని, వర్షకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఎప్పటికీ అప్పుడు నీళ్లు మురికి కాలువాలలో నిలవకుండా చూడాలని అన్నారు. రోడ్లపై నీళ్లు లేకుండా చూసి దోమల నివారణకు గాను కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, శానిటేషన్ వర్కర్స్ అధికార యంత్రాంగం, ప్రతి ఒక్కరూ శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అంగన్వాడీ సెంటర్‌లలో బ్లీచింగ్ పౌడర్‌తో పాటు శుభ్రత ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా అన్నారు. గ్రామాల్లో ఇంత వర్షపాతం నమోదు అయిన గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ కరువైందని గ్రామస్తులు జెడ్పిసీఈవో పర్యవేక్షణలో మీడియాకు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పీసీఈఓ విద్యలతతో ఎంపీడీవో ఎస్.విజయ్‌కుమార్, ఎంపీఓ రవిబాబు, ఏఈ పిర్ ఉమా మహేశ్వర్, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్ సుభాష్ రెడ్డి, గ్రామ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, ఈసీ శ్రీకాంత్, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులపై ఎమ్మెల్యే దొంతి అవగాహన పెంచుకోవాలి

**ముంపు ప్రాంత ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ అండా**

**గిరిజన రైతులను పోలీసులు వేదించొద్దు**

**రంగాయ చెరువు రిజర్వాయర్ అవసరం లేదు**

**మాజీ ఎమ్మెల్యే పెద్ది**

**నల్లబెల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి రంగాయచెరువు రిజర్వాయర్ గురించి ఇరిగేషన్ అధికారులతో సమీక్ష జరిపి ప్రాజెక్టులపై అవగాహన పెంచుకోవాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచించారు. ఇటీవల రంగాయ చెరువు రిజర్వాయర్ ఏర్పాటు కోసం రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి రంగాయచెరువు సమీప గ్రామాల ప్రజల భూములను ముంపుకు గురిచేసే విధంగా రిజర్వాయర్ ఏర్పాటు చేయాలని సూచించే విధంగా ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆ పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పెద్ది మాట్లాడుతూ కూడు, గూడు వ్యవసాయ భూమి కోల్పోయే విధంగా రంగాయచెరువును రిజర్వాయర్ చేసేందుకు మరోమారు ప్రతిపాదనలు పంపించే విధంగా ఎమ్మెల్యే మాధవరెడ్డి సూచనలు చేయడం ఇక్కడి బాధిత ప్రజలను భయాభ్రాంతులకు గురిచేయడమే అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రంగాయచెరువులోకి రబరింగ్ సిస్టెర్న్ సిస్టమ్ ద్వారా ఏ ఒక్కరి భూమి కోల్పోకుండా ఉన్న రంగాయ చెరువులోకి కాల్వల ద్వారా పైప్‌లైన్ల ద్వారా నీటిని తెప్పించి రెండు పంటలకు నీళ్లందించే ప్రక్రియను గత బిఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగించిందని, రైతన్న కాళ్లను గోదావరి జలాలతో కడిగిన చరిత్ర ఉందన్నారు. ఇప్పటి వరకు 90 శాతం పూర్తయిన రంగాయ చెరువు ప్రాజెక్టు పనులను రిడిజైన్ పేరుతో మళ్లీ ప్రతిపాదనలు పంపడం ప్రజా ధనాన్ని వృదా చేయడంతో పాటు స్వలాభాల కోసమేనని ఆయన గుర్తు చేశారు. నిన్న జరిగిన పత్రికా సమావేశంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి వాఖ్యలు రైతులను అవమానపరిచే విధంగా ఉన్నాయని ఆయన దుయ్యబట్టారు. సర్వం కోల్పోతున్న అమాయక గిరిజన రైతులపై పోలీసుల వేదింపులు తగదని ఆయన పేర్కొన్నారు. అనుభవం సమాజానికి అన్నం పెట్టేలా ఉండాలే తప్పా జేబులు నింపుకునే ప్రయత్నాలు చేయకూడదని ఆయన హితువు పలికారు.మీ వ్యక్తిగత ఆదాయ వనరుల కోసం రంగాయచెరువు రిజర్వాయర్ పనులను ఏర్పాటు చేసేందుకు మంత్రుల సమావేశంలో దొంతి కాపట నాటకం బయటపడిందని ఆయన పేర్కొన్నారు. అమాయక రైతులు తీవ్రమైన ఆందోళన చెంది మళ్లీ పాత రోజులు వచ్చాయని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అక్కడ రిజర్వాయర్ కట్టి వేల ఎకరాల భూములను ముంచి అనేక గ్రామాలను ముంపునకు గురిచేసి అక్కడి ప్రజలను అనాథలను చేయాలనే కుట్రలకు నిదర్శనమే నాడు రైతుల మీద తుపాకులను ఎక్కుపెట్టిన సంఘటన అని ఆయన గుర్తు చేశారు. వయసులో పెద్దవాడిగా రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన నియోజకవర్గ ఇరిగేషన్ సర్క్యూట్ తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో నీటి పారుదల శాఖ మంత్రి తన్నీరుహరీష్‌రావు నేతృత్వంలో నర్సంపేట నియోజకవర్గానికి ఇరిగేషన్ సర్క్యూట్ ప్లాన్ చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. కేసిఆర్, కేటీఆర్, హరీష్‌రావులతో తనకున్న సంబంధాలతో నా ప్రాంత ప్రజలకు ఉపయోగపడాలని నాడు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని ఆయన గుర్తు చేశారు. ఇప్పటికైనా కుట్ర పైరిత రాజకీయాలకు స్వస్తి చెప్పి రంగాయచెరువు రిజర్వాయర్ ఏర్పాటు చేస్తే వచ్చే ముంపును గుర్తు పెట్టుకొని ఆయా గ్రామాల ప్రజల భూములు పోకుండా చేసి రంగాయచెరువులోకి ప్రస్తుతం ఉన్న విధంగానే గోదావరి జలాలను తీసుకురావాలే తప్పా ఇలా డబ్బులు దండుకునే కార్యక్రమాలు చేపట్టి ప్రజా ఆగ్రహానికి గురికావద్దని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా అమాయక గిరిజన రైతులపై పోలీసుల బెదిరింపులు కేసులు ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో బాధిత రైతులకు అండగా బిఆర్ఎస్ పార్టీ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఆయా గ్రామాల రైతులు పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# శహభాష్ మహబూబాబాద్ పోలీస్

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**మహబూబాబాద్, ఆగస్టు 3, ప్రభాతవార్త**





జిల్లాలో తీవ్ర వర్షాలు కురుస్తున్న సందర్భంలో జిల్లా పోలీస్ యంత్రాంగం అందించిన సేవలు ప్రశంసనీయమని శహభాష్ మహబూబాబాద్ పోలీస్ అంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభి నందించారు. మున్సి పాలిటి పరిధిలోని రాళ్లవాగులో డిసియంతో సహా కొట్టుకపోయిన నలుగురిని కాపాడడంతో పాటు ఆకస్మాత్తుగా రైళ్ల ఆగిపోవడంతో అష్టకష్టాలు పడిన వేలాదిమందికి అన్న పానియాలు, అందించడంలో ప్రత్యేక చొరవ చూపిన మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి శాలువాతో సత్కరించగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రూరల్ సిఐ సర్వయ్యలను అభినందించి శాలువాలతో సత్క రించారు. అదేవిధంగా జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌ను ప్రత్యేకంగా ప్రశంసించిన సియం భవిష్యత్తులోనూ ఇదే పనితీరును కొనసాగించాలని సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం కొండా దంపతుల క్యాంపు కార్యాలయం

### ప్రజల నుంచి విజ్ఞప్తుల స్వీకరణ

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు

**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలు ఎలాంటి ఆపద సమయాల్లోనైనా కొండా దంపతులు ఇంటి తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు తెలిపారు. హన్మకొండ రాంనగర్‌లోని కొండా దంపతుల క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు ప్రజలనుంనచి వినతులు స్వీకరించి ప్రజల సమస్యలను సావధానంగా వింటూ సంబంధిత శాఖల అధికారులతో అప్పటికపుడే ఫోనులో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. దీర్ఘకాలంగా వేచి చూస్తున్న తమ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలాంటి ఆపద సమయాల్లోనైనా ప్రజలకు ఎల్లవేళలా కొండా దంపతుల ఇంటి తలుపులు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని కొండా మురళీధర్‌రావు తెలిపారు. ఈ సమస్యలున్నా ప్రజలకు ఎలాంటి పైరవీలు చేయకుండా నిరంభ్యంతరంగా తనను సంప్రదించ వచ్చునని కార్యకర్తలకు, నాయకులకు ఏ ఆపద వచ్చినా కొండా దంపతులు కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రజలకు మరోసారి మురళీధర్‌రావు స్పష్టం చేశారు.





# వరద ముంపు ముంచింది

### భద్రకాళి, చిన్నవడ్డెపల్లి చెరువులు ఆగ్రహిస్తే ప్రమాదమే

### శాఖల మధ్య సమన్వయ లోపం ప్రజలకు శాపం

**పోచమ్మ మైదాన్, ప్రభాత వార్త**

గ్రేటర్ వరంగల్ నగరంలో దాదాపు పదేళ్లుగా వర్షాకాలంలో ముంపు ముంచేస్తుంది. వర్షాకాలం రాగానే తమ ఇండ్లను వదిలి పెట్టి తట్టాబుట్టా సర్దుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలిపోవడం పరిపాటిగా మారింది. నగరంలోని ముంపు ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలు భారీ వర్షాలు పడినపుడు ప్రతి ఏడాది అపార ఆస్తి నష్టం వాటిల్లడం అధికారులు సంఘటనలు జరిగినపుడే స్పందించడం బాధితుల కష్టనష్టాలు తదుపరి అంచనాలు కాగితాల వరకే పరిమితం కావడం పరిపాటిగా మారింది. ప్రజా ప్రతినిధులు, అధికారులు వర్షాకాలంలో వరద ముంపు ముంచెత్తినపుడు మాత్రమే బాధితులను పరామర్శించడం అండగా ఉంటామని చెప్పడం సంబంధిత అధికారులు ప్రభుత్వం ద్వారా పునరఆవాస కేంద్రాల ఏర్పాటు, ఆహార ప్యాకెట్లు, దుప్పట్లు పంపిణీ చేయడమే తప్ప ముంపు ప్రాంతాల ప్రజల కష్టనష్టాలను పట్టించుకునే వారు లేరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాజకీయ లబ్దికోసం కొందరు సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతోనే గత పది ఏండ్లుగా దుర్భలమైన జీవితం గడుపుతున్నామని హంటర్ రోడ్డు పరిధిలోని ఎన్టీఆర్ నగర్, సాయి నగర్ కాలనీ, బృందావన్ కాలనీ, సంతోషిమాత కాలనీ, పోతన నగర్, డికె నగర్ ఉర్సు, బిఆర్ నగర్, ఎన్ఎన్ఆర్ నగర్, ఎనుమాముల సాయి గణేష్ కాలనీ, మధురా నగర్, నరగీన్‌సిటీ, కాశికుంట, లక్ష్మి నగర్, శివనగర్, గిరిప్రసాద్ నగర్, భద్రకాళి, జ్ఞాన సరస్వతి కాలనీ, ముంపు ప్రాంత ప్రజలు వాపోతున్నారు. గత ఏడాది వరంగల్ పోతన నగర్ వైపు చెరువు కట్టకు గండి పడడంతో నానా హైరానా పడ్డారు. కాలనీలు ఖాళీ చేయించారు. ఇంత జరిగినా అధికారుల తీరు మారలేదు. ఏడాది నుంచి భద్రకాళి చెరువు కట్టను ఎవరూ పట్టించుకోలేదు. ప్రస్తుతం భద్రకాళి చెరువు నిండు కుండలా మారి అలుగు పోస్తుంది. పోతన నగర్ వైపు గండి బలహీనంగా మారింది. ప్రమాదం పొంచి ఉండడంతో దిగువన ఉన్న కాలనీల ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దేశాయిపేట వడ్డెపల్లి చెరువులు కూడా నిండుకుండలా మారింది. గత ఏడాది చెరువు కట్ల కూడా ప్రమాదకరంగా మారి కాలనీలు జలమయమయ్యాయి.

**సంబంధిత శాఖల మధ్య సమన్వయ లోపం**

నగర పాలక సంస్థ నీటి పారుదల శాఖ అధికారుల మధ్య సమన్వయ లోపం కారణంగా భద్రకాళి బండ్ అభివృద్ధి పనుల పేరతో పాత చెరువు కట్టను తవ్వారని, పాత కట్టను ముట్టుకోలేదని బల్దియా అధికారుల వాదనతో సంబంధిత అధికారుల మధ్యపోరు నడుస్తుంది. వీరి మధ్య సమ్వయ లోపంతో గతేడాది నుంచి వరంగల్ పోతన నగర్ వైపు కట్టను పట్టించుకోలేదు. బూందివాగు నాళా అభివృద్ధి పనుల్లో భాగంగా వరగల్ పోతన నగర్ మత్తడి హన్మకొండ కాపువాడ మత్తడి దగ్గర కింద స్ట్రీమ్ పల్వింగ్ షటర్లు ఏర్పాటు చేసేందుకు నిర్ణయించారు. కాని నెలలు గడుస్తున్నా పనులు మాత్రం ప్రారంభం కాలేదని స్థానికులు చెబుతున్నారు.





# ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్‌లో మాక్ ఎలక్షన్స్

### భారత ఎలక్షన్ విధానంపై విద్యార్థులకు అవగాహన

### ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు

### ప్రిన్సిపాల్ భగవాన్ రెడ్డి

**హసన్‌పర్తి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త:**

ప్రజాస్వామిక దేశమైన భారత దేశంలో ఎన్నికల విధానం ఎలా నిర్వహించబడుతుందో, విద్యార్థి దశలోనే అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో మాక్ ఎలక్షన్‌ను నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు. హసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ గ్రామ శివారులో గల ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్‌లో మంగళవారం మాక్ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగిందని తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య దేశాల్లో ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకులచే పాలన నిర్వహించబడుతుందని, ఇది పరోక్షంగా ప్రజలే పాలించుకునే విధానమని తెలిపారు. ప్రజాస్వామ్య దేశాల్లో విధానాన్ని, ఆయా పద్ధతులను విద్యార్థులను నియమించి నిర్వహించారు. పాఠశాలలో పీపుల్స్ లీడర్స్‌ను



ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోవడం జరిగిందని భగవాన్ రెడ్డి తెలిపారు. సుమారు 620 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ మాక్ ఎలక్షన్స్ సిహెచ్ హారిక రెడ్డి, వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఎన్నికల కమిషనర్‌గా బి.సారంగపాణి, జై.మధుకర్లు వ్యవహరించారు. పదవ తరగతికి చెందిన విద్యార్థులు ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# కాంగ్రెస్ గూండాల దాడిని ఖండించిన నన్నపునేని నరేందర్

### బిఆర్ఎస్ మాజీ మంత్రుల బృందంపై దాడి హీనమైన చర్య

**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 3, ప్రభాత వార్త**



సహాయం చేయడానికి, పరామర్శించడానికి వచ్చిన ఎమ్మెల్యే హరీష్‌రావు, బిఆర్ఎస్ బృందంపై దాడి చేయడంతో కాంగ్రెస్ పార్టీ కుతంత్రాల బద్ధి బయట పడిందని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మండిపడ్డారు. మాజీ మంత్రులు హరీష్‌రావు, పువ్వాడ, సబితా ఇంద్రారెడ్డి వాహనాలపై ఇలా దాడి చేసి కాంగ్రెస్ ప్రభుత్వం గుండా గిరి ప్రభుత్వం అని ప్రజలక సాయం చేయడం చేతకాక , సాయం చేస్తున్న వాళ్లను చూసి ఓర్వలేకే ఈర్ష్య పడి దాడికి తెగబడ్డారని ఎద్దేవా చేశారు. మీకు ప్రజల కష్టాలు అవసరం లేదు, కాని వారి ఓట్లు వేయించుకుని శునకానందం పొందుతున్న మిమ్మల్నీ మీ ప్రభుత్వాన్ని ప్రజలే తరిమి కొడతారని, ప్రజలకు సేవ చేయడం చేతకాదు, సేవ చేసే వాళ్లపై మాత్రం దాడి చేయడమా, ఇలా గుండాలతో దాడి చేయించడం పట్ల రేవంత్ రెడ్డి ఎంత నీచమపు రాజకీయాలకు తెగబడ్డారో అర్ధమవుతుందన్నారు. ఎన్ని దాడులు చేసినా ప్రజల వద్దకు పోనివ్వకుండా కుట్రలు పన్నినా ప్రజల గుండెల్లో బిఆర్ఎస్ పార్టీని తీసి వేయలేరని, కాంగ్రెస్ ప్రభుత్వం అదే వరదలో కొట్టుకుపోలే విధంగా ప్రజలు త్వరలోనే బుద్ధి చెపుతారని ఆయన అన్నారు.

# ప్రజా సేవ చేయాల్సిన సమయంలో ప్రతిపక్షాలపై దాడులా?

### మాజీ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్

**ప్రభాతవార్త-బాలసముద్రం:**



ఖమ్మం జిల్లాలో తీవ్ర వర్షాపాతం వరదల కారణంగా నీట మునిగిన కాలనీలు ఇబ్బంది పడుతున్న ప్రజలను పరామర్శించడానికి అదేవిధంగా అండగా నిలిచేందుకు వెళ్లిన మాజీ మంత్రులు హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులపై కాంగ్రెస్ గుండాల దాడిని ఖండిస్తున్నామని మాజీ చీఫ్‌విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ప్రజా సేవ చేయాల్సిన సమయంలో ప్రతిపక్షాలపై దాడులా అని ప్రశ్నించారు. బాధితులకు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ చెందిన ప్రజాప్రతినిధులు, ప్రజల కష్టాల్లో తోడుగా ఉంటున్నారని ఈర్షతోనే దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ప్రజలకు ఆపత్కాలంలో అండగా ఉండలేని దద్దమ్మ ప్రభుత్వం కాంగ్రెస్ అని విమర్శించారు. ప్రజలు ఎప్పుడూ క్షేమంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ కోరుకుంటుందని, కానీ గతంలో దురదృష్టవశాత్తు జరిగిన వరదలు, విపత్తులను కేసిఆర్ సర్కారు సమర్ధవంతంగా ఎదుర్కొందని వివరించారు. చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.

# కూలిన ఇండ్లను పర్శిలించిన జెడ్పి సీఈఓ విద్యలత



**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:**

మండలంలోని ఇంద్రనగర్ గ్రామానికి చెందిన అంఆల మొగిలికి సంబంధించిన ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలీ నేలమట్టం అయిన విషయాన్ని తెలుసుకున్న జెడ్పి సీఈఓ విద్యలత స్థానిక ఎంపీడీవో ఎన్.విజయ్ కుమార్, ఎంపీవో.రవిబాబు, గ్రామ సెక్రటరీ గబ్బిట స్వామి, బాధితులు కుటుంబ సభ్యులు గ్రామస్థులు అన్నారు.

## బ్యాంకుల విశిష్టతను తెలిపేందుకు డిగ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీలు



జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

జనగామ టౌన్, సెప్టెంబరు3 ప్రభాతవార్త : రిజర్వ్ బ్యాంక్ ఏర్పడి 90సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న శుభ తరుణంలో జాతీయ స్థాయిలో ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలోని డిగ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్ ఆధ్వర్యంలో రిజర్వు బ్యాంక్ క్విజ్ కార్యక్రమాలపై రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఆర్‌బీఐ నిర్వహిస్తున్న క్విజ్‌పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.10లక్షలు, ద్వితీయ బహుమతి 8లక్షలు, తృతీయ బహుమతి 6లక్షలు అందించనున్నట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 17వ తేదీలోపు వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఈనెల 19వ తేదీనుంచి 21వ తేదీ వరకు పోటీ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇతర వివరాలను సంబంధిత కళాశాలల నిర్వాహకులకు అందచేస్తామని అందుకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని సూచించారు.

జనగామ వార్త
జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం



## కస్తూర్బా గాంధీ హాస్టల్‌ను తనిఖీచేసిన అదనపు కలెక్టర్



**దేవరుప్పుల, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :**
దేవరుప్పుల మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ హాస్టల్‌ను అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల సౌకర్యాలకు నిధులు మంజూరు చేశారు. ఆ పనుల నాణ్యత ప్రమాణాలు స్వయంగా కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల ఎస్ఓ సుకన్యను మరమ్మతు పనులు ఎంతవరకు పూర్తయ్యాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని విద్యార్థులతో వారు మాట్లాడుతూ సౌకర్యాలు ఏవిధంగా ఉన్నాయని అడిగి తెలుసుకొని విద్యాబోధన పిల్లలకు అర్థమయ్యేలా ఉండాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలోని ల్యాబ్, డైనింగ్‌హాల్‌పై కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. అలాగే భోజనశాలను తనిఖీ చేశారు. విద్యార్థులతో స్వయంగా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం టీచర్ల, విద్యార్థుల హాజరుపట్టికను తనిఖీచేశారు. విద్యార్థులు పాఠశాలకు అందరూ హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, అలాగే టీచర్లు సక్రమంగా పిల్లలకు విద్యాబోధన చేస్తున్నారా లేదా సమయానికి వస్తున్నారా లేదా అని చూసుకోవాల్సిన బాధ్యత ఎస్ఓలదేనన్నారు. కార్యక్రమంలో డీఈవో కె.రాము, ఎమ్మార్వో హుస్సేన్, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, పంచాయతీకార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## పోషకాహారంతోనే తల్లీ బిడ్డ ఆరోగ్యం



**జనగామ టౌన్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :**
పోషక విలువలున్న ఆహారం తీసుకోవడం ద్వారానే తల్లీ బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని సత్రం కాలనీ అంగన్వాడీ సూపర్‌వైజర్ పూర్ణిమ అన్నారు. పట్టణంలోని సత్రం కాలనీ కురుమవాడ అంగన్వాడీ సెంటర్‌లో మంగళవారం పోషణమాసం సందర్భంగా పోషకాహార వారోత్సవాలను అంగన్‌వాడీ టీచర్ వేముల స్వర్ణలత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు అంగన్వాడీ కేంద్రంలో వచ్చే పిల్లలు, తల్లులకు పోషకాహార విలువలున్న ఆహారంపట్ల అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరూ కూడా పోషకాహారంతోపాటు చిరుధాన్యాలు ఎక్కువగా తీసుకోవాలని, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు మనకు అందుబాటులో దొరికే అతి తక్కువ ధరలకు లభించే వాటిని ఎక్కువ పోషక విలువలున్న వాటిని తీసుకోవాలని తెలిపారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రంలో బాలామృతం, బాలామృతం ప్లస్ ఇవ్వడం జరుగుతుందని, అందులో పోషకాలు అధికంగా ఉంటాయని, ప్రతీ తల్లి, పిల్లలకు తినిపించాలని తెలిపారు. బాలామృతం తీసుకవెళ్లిన తల్లులు రోజుకు ఒక్క ఐటం బాలామృతంతో చేసుకొని అంగన్‌వాడీకి తీసుకరావాలని తెలియచేశారు. ప్రతీ ఒక్కరూ కూడా బాలామృతం పిల్లలకు తప్పకుండా తినిపించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయా లక్ష్మీ ప్రమీల, గర్భిణీలు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంపట్ల దిగ్భ్రాంతి వ్యక్తంచేసిన ఎమ్మెల్యే

### ఒక్కొక్కరికి ఐదులక్షలు ఎక్స్‌గ్రేషియా అందించేందుకు చర్యలు



**పాలకుర్తి, సెప్టెంబరు3 ప్రభాతవార్త :**
పాలకుర్తి-వావిలాల గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందడంపట్ల ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. బస్సును లారీ ఢీకొన్న సంఘటన విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డిలు సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఈసందర్భంగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షత గాత్రులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డితోపాటు ఝాన్సీ రెడ్డిలు పరామర్శించి ఆరోగ్యవివరాలు ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. కాగా, నిత్యం రోగులతోరద్దీగా ఉండే ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడంపట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందడం లేదన్నారు. గైర్హాజరైన వైద్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. బస్సు ప్రమాదంలో మృతిచెందిన మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదులక్షల ఎక్స్‌గ్రేషియా అందించేందుకు కృషిచేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాకేష్, ఎస్ఐ సాయిప్రసన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు లింగారెడ్డి, రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి పాల్గొన్నారు.

**రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారిని పరామర్శించిన డీసీపీ...:**
పాలకుర్తి మండలం వావిలాల వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం ఘటన స్థలాన్ని పరిశీలించిన పాలకుర్తిలోని ఆస్పత్రిలో క్షతగాత్రులను డీసీపీ రాజమహేంద్రనాయక్ వర్ధన్నపేట ఏసీపీ నర్సయ్యతో కలిసి సందర్శించి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ సాయిప్రసన్నకుమార్, తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాకేష్ ఉన్నారు.

## వరదల్లో మునిగిన పంటలు..



**తరిగొప్పుల, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :**
రెండుమూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీటి వరదలు ఎక్కువగా రావడంతో వరిపంటలు పూర్తిగా మునిగిపోయాయి. మండలకేంద్రంలోని పోతారం గ్రామానికి చెందిన కందుల యాదగిరికి సోలిపురం గ్రామశివారు సర్వే నంబర్‌లో 146లోగల ఆరు ఎకరాలు, కోడి చెరుపల్లి శివారు సర్వే నంబర్ 771, 772లో గల 3.15గుంటల భూమిలో వరివేయగా రెండురోజులుగా కురుస్తున్న వర్షాలకు కల్వర్టుకింద ఉన్న పంట ఇసుకదిబ్బలతో నిండిఓయి పూర్తిగా మునిగిపోయిందని రైతు ఆవేదన వ్యక్తంచేశారు. అదేవిధంగా సోలిపురం గ్రామానికి చెందిన దండెం ప్రకాశం, ఎర్ర సిద్దులు సర్వేనంబర్ 146లో గల తమ వరిపంట దాదాపు 8ఎకరాలు పూర్తిగా నీటితో నిండిపోయి నష్టం వాటిల్లిందని వాపోయారు. అధికారులు సర్వే నిర్వహించి ప్రభుత్వం తరుపున పంటనష్ట పరిమారం అందించాలని వేడుకున్నారు.

## పూర్ణాహుతితో ముగిసిన శ్రావణమాస ఉత్సవాలు

**పాలకుర్తి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :**
పాలకుర్తి మండలకేంద్రంలోని స్వయంభువు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పూర్ణాహుతితో శ్రావణమాస ఉత్సవాలు ముగిసాయి.

ఈ సందర్భంగా స్వామివారికి గవ్యాంత పూజలు విశేషాలంకరణ, శ్రీసూక్త పూజా విధానం లలితా సహస్రనామ చండీవాహనము, బిల్వార్చన, కుంకుమార్చన, తులసి అర్చన, పరివారదేవత హవనములు, పూర్ణాహుతి, మహా అన్నపూజ, నీరాజనమంత్ర పుష్పములు, తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మోహన్‌బాబు, పర్యవేక్షకులు వెంకటయ్య, అర్చకులు డీవీఆర్ శర్మ, అనిల్‌శర్మ, నాగరాజు, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామికి అష్టదళ పాదపద్మారాధన పూజ

**చిల్పూర్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :**
శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పురస్కరించుకుని వేంకటేశ్వరస్వామి వారికి అష్టదళ పాదపద్మారాధన పూజను బంగారు పద్మాలతో నిర్వహించారు. దేవాలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు-కిరణ్మయి దంపతులు పూజలో పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్.మోహన్‌బాబు, కె.మోహన్, అర్చకులు బి.రవీందర్‌శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది వీరన్న, విశాల్, రాజశేఖర్, భక్తులు పాల్గొన్నారు.



## కాలనీలో విద్యుత్ మరమ్మతులు

### వార్త కథనానికి స్పందన

**చిల్పూర్, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :**
చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామంలోని 8వ వార్డులో గత వారం రోజుల నుంచి వీధిలైట్లు రావడంలేదని కాలనీ వాసుల ఇబ్బందులపై "వార్త జాతీయ పత్రిక"లో మంగళవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. దీంతో ఎంపీఓ మధుసూదన్‌చారి, శ్రీపతిపల్లి గ్రామ సిబ్బంది తక్షణమే విద్యుత్‌స్తంభంపై మరమ్మతులు జరిపి వీధిలైట్లు వెలిగే విధంగా చేశారు. దీంతో 8వార్డు కాలనీవాసులు వార్త పత్రికలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించడంపట్ల కృతజ్ఞతలు తెలియచేశారు. కార్యక్రమంలో రాకేష్, చందు, రాజయ్య, రజనీకాంత్, రాజు, రాకేష్, సాంబరాజ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను బూచిగా చూపి ప్రజా సమస్యలను విస్మరించవద్దు

*నర్సంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను బూచిగా చూపి ప్రజా సమస్యలను విస్మరించడం తగదరి ఎంసిపిఐయు వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మంగళవారం ఎంసిపిఐయు నర్సంపేట మండల కమిటీ సమావేశం పట్టణంలోని స్థానిన ఓంకార్ భవన్‌లో అనుమల రమేష్ అధ్యతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో సతమత మవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ రైతులకు పూర్తిగా అందలేదన్నారు. మరోవైపు గ్రామాల్లో ప్రజలు తీవ్రమైన జ్వరాలతో ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలతో ప్రజలు బాధపడుతున్నారని గ్రామాల్లో ఇప్పటివరకు హెల్త్ క్యాంపులు నిర్వహించకుండా ప్రజల ప్రాణాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమాడుతుందని ఆరోపించారు. రైతు రుణమాఫీ పూర్తిగా అమలు చేయకపోగా మరోవైపు పెట్టుబడికి రైతులకు బ్యాంకు రుణాలు



కూడా ఇవ్వడం లేదని అన్నారు. ఈ సమావేశంలో ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యురాలు వంగల రాగసుధ, పార్టీ డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, ఏఐసిపియు జిల్లా అధ్యక్షులు ఎండి మాషూక్, విద్యార్థి సంఘం మహిళా విభాగం కన్వీనర్ గణిపాక బిందు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## అంబేద్కర్ యూనివర్శిటీ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు గడువు పొడగింపు

*నర్సంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*



డా.బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ డిగ్రీ(బి.ఏ/బి.కామ్/బిఎస్సి) కోర్సుల్లో 2024-2025 విద్యా సంవత్సరం ప్రవేశాల గడువును సెప్టెంబర్ 30వరకు పొడిగించినట్లు నర్సంపేట ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ మరియు అధ్యయన కేంద్రము కోఆర్డినేటర్ డా.వి.పూర్ణ చందర్ ఒక ప్రకటలో తెలిపారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్హతలు, ఫీజు, కోర్సులు తదితర వివరాలను డబ్ల్యూ డబ్ల్యూడబ్ల్యూ, బ్రోఆన్‌లైన్. ఇన్‌లో పొంద వచ్చునని వెల్లడించారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజును చెల్లించాలని, అంతకు ముందు చేరిన విద్యార్థులు సకాలంలో ఫీజు చెల్లించలేకపోయిన వారు కూడా సెప్టెంబర్ 30వ తేదీ లోపు ట్యూషన్ ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించాలని తెలిపారు. పూర్తి సమాచారం కొరకు ఆన్‌లైన్‌లో నమోదు తదితర అంశాలపై అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని నంబర్లు 7382929577 సూచించారు. అడ్మిషన్ పొంది ఉంటే నెట్ బ్యాంకింగ్, క్రెడిట్, డెబిట్ కార్డ్ లేదా టిఎస్ ఆన్‌లైన్ ద్వారా ట్యూషన్ ఫీజు చెల్లించవచ్చు అని వివరించారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*ఖానాపురం, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు హెల్త్ క్యాంపులు మరియు హౌస్ టు హౌస్ రివర్ సర్వే నిర్వహించారు. కొత్తూరు సబ్ సెంటర్‌లోని రాగంపేటలో పల్లె డాక్టర్ డాక్టర్ కల్పన, అశోక్‌నగర్‌లోని చిలకమ్మ తండాలో పల్లె డాక్టర్ రాకేష్, ధర్మరావుపేటలో పల్లె డాక్టర్ డాక్టర్ సునీత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి బిపి, షుగర్ పరీక్షలు మరియు జ్వర పరీక్షలు చేసి మందులు ఇచ్చారు. రాగంపేటలో వైద్య శిబిరాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ అరుణ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు వర్షాకాలంలో వచ్చే వైరల్ ఫీవర్స్ దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా లాంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఇంటి చుట్టుపక్కల నీరు నిలవకుండా చూడాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవానలి కాచి చల్లార్చిన నీరు త్రాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ దామోదర్ రెడ్డి, సబ్ సెంటర్ల వైద్య సిబ్బంది, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, ఏఎన్ఎంలు రజిత, సుజాత, రమ, ఆశాలు సంధ్య, సులోచన, సుమలత, వెంకటమ్మ, కౌసల్య, భారతి, సుజాత, పవిత్ర మొదలగు వారు పాల్గొన్నారు.

# ఆటలతో శారీరక దారుఢ్యం పెంపొందిస్తుంది

*దుగ్గొండి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

క్రీడాలతో శారీరక దారుఢ్యం మానసిక ఉల్లాసం పెంపొందిస్తుందని స్థానిక ఎస్సై నిలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం స్పార్క్ టెక్నో స్కూల్ విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీలలో గోల్డ్‌మెడల్ సాధించిన విద్యార్థులను శాలువాలతో మంగళవారం సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలతో క్రమశిక్షణ, స్నేహభావం పెరుగుతుందన్నారు. క్రీడాలతో భవిష్యత్‌లో మంచి మార్గాలను చూపిస్తాయన్నారు. కరాటేతో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందిస్తున్నారు. ఆత్మ రక్షణ కోసం ప్రతి విద్యార్థి కరాటే నేర్చుకోవాలన్నారు. కాజీపేట ప్యారాడైస్ ఫంక్షన్ హాల్‌లో కరాటే మాస్టర్ నాగ మహేష్, జపాన్ కరాటే షోటో కాయ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో స్పార్క్ టెక్నో స్కూల్ విద్యార్థులు గోల్డ్



మెడల్ సాధించిన చిన్మాయి, అంజనశ్రీ, సహస్ర, సాయిశివ, కార్తికేయులు సాధించారు. సిల్వర్ మెడల్ సాధించిన సాయి, రుత్విక్, చందు, అనంతరామ్ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పోతరాజు రవి, ప్రిన్సిపల్ పోతరాజు అనిత, ఉపాధ్యాయులు బోటికే సుదర్శన్, కరాటే మాస్టర్ కుమారస్వామి, నవీన్, సుమంత్ పోలీసులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ ఇందిరా పార్క్ సింహ గర్జనను జయప్రదం చేయండి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త** సెప్టెంబర్ 9వ తేదిన ఇందిరాపార్కు వద్ద జరిగే గిరిజన సింహ గర్జన సభను తెలంగాణ గిరిజన బిడ్డలు అందరు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతూ సేవాలాల్ సేన పదవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణంలో సేవాలాల్ పదవ ఆవిర్భావ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కొత్త ప్రభుత్వాన్ని మన గళం, మన బలం, మన ఐక్యత, మన రిజర్వేషన్లు, మన పేదరికం, మన కష్టం, మనపవర్, చూపించేవిధంగా కదలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు మాలోతు సంతోష్ నాయక్, భూక్య శ్రీనివాస్‌నాయక్, సురేందర్‌నాయక్, గుగులోతు సదర్ లాల్, ఆంగోతుజగన్, హస్పి, ఆర్జీ, సుమన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సింగర్ సుమన్‌కు గద్దర్ అవార్డు



**నర్సంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త** ప్రముఖ గాయకుడు రచయిత నెల్లుట్ల సుమన్‌కు గద్దర్ అవార్డు లభించింది. దుగ్గొండి మండలం తొగర్రాయి గ్రామానికి చెందిన నెల్లుట్ల సుమన్ ప్రత్యేక తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో పాటలు రచించి పాడారు. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భావించిన అనంతరం తెలంగాణ ప్రభుత్వం రావడంతో ప్రభుత్వం కళాకారులను ఉద్యోగులుగా ప్రకటించి ప్రభుత్వ కార్యక్రమాలు ప్రచారం చేయడం కోసం డివిజన్‌లో సాంస్కృతిక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఇందులో నెల్లుట్ల సుమన్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలపై పాఠలు రాస్తూ పాడుతూ ప్రజలను చైతన్యవంతం చేస్తున్నాడు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దర్ పేర అవార్డులు ప్రకటించగా సుమన్‌కు ఈ అవకాశం దక్కింది. ఇటీవల తొర్రూరులో జరిగిన గిద్దె గళం సందర్భంగా సుమన్‌కు ఈ అవార్డును ప్రకటించి అందించారు. ఈ అవార్డును గద్దర్ బిడ్డ వెన్నెల, ప్రొఫెసర్ కాసీం, క్రాంతిదల్ పృధ్వీరాజ్, దరువు అంజన్న, శరత్‌శామర్, యోచన గిద్దె రామ్‌నర్సయ్యల నుండి అందుకున్నారు. అదేవిధంగా ఇదే ప్రాంతానికి చెందిన మరోగాయకుడు తాళ్ల సునీల్‌కూడా ఈ అవార్డును అందుకున్నారు.

# చంద్రయపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

*దుగ్గొండి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త*

మండలంలోని చంద్రయపల్లి గ్రామంలో మల్లంపల్లి పల్లె దవాఖాన ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 87మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేసి 23 మందికి రక్తపూత పరీక్షలు చేశారు. అనంతరం బిపి, షుగర్ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ భరత్ కుమార్ మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ వర్ష కాలంలో కలుషితమైన నీరు త్రాగి ఆనారోగ్యాల బారీన పడకుండా కాల్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. దోమల రాకుండా దోమ తెరలు వాడలన్నారు. మన ఇంటి చుట్టూ గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. అనంతరం గిర్నిబావి మహాత్మ గాంధీ జ్యోతి బాపూలే గురుకుల పాఠశాలలో తొగర్రాయి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించి అన్ని రకాల పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వనమాల, దుర్గరాణి, ప్రిన్సిపాల్ మల్లయ్య, హెల్త్ అసిస్టెంట్ రహమాన్, ఏఎన్ఎంలు కోమల, విజయలక్ష్మి, ఆశా కార్యకర్త సుకన్య తదితరులు పాల్గొన్నారు.



# జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత నోట్‌బుక్స్ పంపిణి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త** మండలంలోని మేడపల్లి జడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ స్టేట్ కన్వీనర్ పింగిలి కవితారెడ్డి విద్యార్థులకు 600 నోట్ పుస్తకాలు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ ఆర్థికంగా వెనుకబడిన ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు నోట్‌బుక్స్‌ని అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కీర్య, కుమారస్వామి, అనంతగిరి సోమ, వాల్య, మోహన్‌నాయక్, సవిత, నర్సింహా, కృష్ణమూర్తి, రవీందర్, జేడీ ఫౌండేషన్ మెంబర్ పల్లె మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# కులగణనపై ముఖ్యమంత్రి స్పందించాలి

**-ఆల్ ఇండియా ఓబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్**

**-ఆమరణ దీక్ష భగ్నం చేసిన పోలీసులు**

హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త:




అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ,కామారెడ్డి డిక్లరేషన్‌లో పొందుపరిచిన సమగ్ర కుల జనగణన చేపట్టి బీసీలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్లను కల్పిస్తామని చెప్పి 8 నెలలు దాటినా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గమని,కుల జనగణన బీసీ రిజర్వేషన్లపై ముఖ్యమంత్రి వెంటనే స్పందించాలని ఆలిండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్ డిమాండ్ చేశారు.కామారెడ్డి డిక్లరేషన్ అమలు కోసం గత పది రోజులుగా అమరణ నిరాహార దీక్ష చేస్తున్న చాపర్తి కుమార్ గాడ్గేకు సంఘీభావంగా మంగళవారం హన్మకొండ జిల్లా కేంద్రం ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద ఆయన పాల్గొని మాట్లాడారు.గత నెల 25న హైదరాబాదులో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన చాపర్తి కుమార్ గాడ్గే, బత్తుల సిద్దేశ్వరులు, జక్కాని సంజయ్‌లను అక్రమంగా అరెస్టు చేసి వారి స్వగ్రామమైన గీసుకొండకు తరలించారు.తన ఇంట్లో దీక్ష కొనసాగిస్తున్న కుమారుని ఆరోగ్యం క్షీణించిందని వరంగల్ ఎంజీఎంలో చేర్పించారన్నారు.కుమార్‌కు సంఘీభావంగా మంగళవారం హన్మకొండ



అంబేద్కర్ సెంటర్ నుండి ఎంజీఎంకు బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాదయాత్రలో వెళ్లి కుమార్‌కు సంఘీభావం తెలిపారు.

**దీక్ష భగ్నం చేసిన పోలీసులు...**

10వ రోజు ఏకశిలా పార్క్ ధర్నా చౌక్ వద్ద చాపర్తి కుమార్ గాడ్గె కొనసాగుతున్న ఆమరణ నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేసి ప్రజా సంఘాలు అడ్డగించిన పోలీసులు తోసివేసి ఆయనను వాహనంలో తరలించారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజ, తెలంగాణ జిల్లాల పులే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్, కూనూరు రంజిత్ గౌడ్, వీరస్వామి, తదితరులు సంఘీభావం తెలిపారు.

## జిల్లాలకు హైడ్రా...

**మొదటిపేజీ తరువాయి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరగని భూకబ్జాలు నలాల ఆక్రమణలు ప్రభుత్వ భూముల కబ్జాలు తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తర్వాత గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ఎన్నడూ లేని విధంగా భూఆక్రమణలు జరిగాయని కాకతీయులు నిర్మించిన చెరువులు కబ్జాలకు గురి అయ్యాయని వాటి వివరాలు జిల్లా ఉన్నాతాధికారులు, కలెక్టర్లు వెలికితీయాలని ప్రతి జిల్లాకు హైడ్రా లాంటి సంస్థను ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ప్రకటించడం పట్ల ప్రజల నుండి భారీ స్పందన వస్తుంది.ఈ సందర్భంగా ఓరుగల్లును సైతం కాపాడాలని చారిత్రాత్మకమైన ఓరుగల్లు నగరం కబ్జాదారుల కోరల్లో చిక్కుకుందని భారీ వర్షాలకు ఓరుగల్లు నగరం ప్రతిసారి నీటి మునుగుతుందని నదులను తలపిస్తుందని దీనికి కారణం గత ప్రభుత్వంలో జరిగిన నాలాల ఆక్రమణలని వాటిపై నిర్మించిన అక్రమ నిర్మాణాలే అని సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు.ఓరుగల్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటలు,గుట్ట భూములు,ప్రభుత్వ అసైన్డ్ ప్రభుత్వ భూములు, దేవాదాయ శాఖ భూములు ఆక్రమణకు గురి అయ్యాయని తమ దృష్టికి వచ్చిందని హైదరాబాద్‌లో హైడ్రా సంస్థ ఏ విధంగా పని చేస్తుంతో అదే తరహాలో హడ్రాకు స్వతంత్ర ప్రతిపత్తి కల్పించే విధంగా ప్రత్యేక ఆర్డినెన్స్‌ను తీసుకోస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.ఇక ప్రతి జిల్లాకు హైడ్రాను ఏర్పాటు చేసి చెరువులను కాపాడడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భూ కబ్జాదారులను ఎవరిని వదలమని జిల్లా కలెక్టర్లు చెరువుల వివరాలపై వెంటనే నివేదిక రూపంలో తయారు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు.ముఖ్యంగా ఓరుగల్లు నగరం గురించి ప్రస్తావిస్తూ నగరంలోని హన్మకొండ, కాజీపేట, వరంగల్ త్రై సిటీలోని మరియు ఓరుగల్లు నగర చుట్టూప్రక్కలా ఉన్న చెరువులను కాపాడాలని కబ్జాలకు చెక్ పెట్టాలని భూకబ్జాదారులపై ఉక్కుపాదం మోపాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

**-బురద రాజకీయాలు మానండి..ప్రజా క్షేత్రంలోకి రండి.....**

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాల్లోనూ తుఫాను విలయతాండవం చేసిందని,భారీ వర్షాల మూలంగా ఆస్తి నష్టం,ప్రాణ నష్టం జరిగిందని గత రెండు రోజులుగా మంత్రులు,అధికారులు,ఎమ్మెల్యేలు తాను సైతం ప్రజా క్షేత్రంలో ఉన్నామని వరద బాధితులను ఆదుకోవడానికి జిల్లా అధికారులతో రివ్యూ నిర్వహిస్తూనే వరదలో తిరుగుతున్నామని ప్రతిపక్షాలు మాత్రం వరదలను రాజకీయంగా వాడుకోని బురద రాజకీయాలు చేస్తున్నారని తమది ప్రజా ప్రభుత్వమని,చిల్లర రాజకీయాలు మాని ప్రతిపక్ష నాయకులైన మాజీ సీఎం కేసీఆర్, కేటీఆర్‌లు ప్రజాక్షేత్రంలోకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి హితువు పలికారు.వరదలో కొట్టుకుపోయి చనిపోయిన మృతుల కుటుంబాలకు తక్షణమే 5లక్షల రూపాయల సహాయాన్ని ప్రకటించమని,వర్షాలతో ఇల్లు కోల్పోయిన బాధితులకు ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని వరదల్లో చిక్కుకుపోయి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.గత 10 సంవత్సరాలలో అనేక వరదలు వచ్చిన మాజీ సీఎం కేసీఆర్ ఎప్పుడు బాధితులను పరామర్శించలేదని మాజీ మంత్రి కేటీఆర్ అమెరికాలో పర్యటిస్తూ జల్సాలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

**-త్వరలోనే ఓరుగల్లుకు సీఎం రేవంత్ రెడ్డి....**

త్వరలోనే ఓరుగల్లును సీఎం రేవంత్ రెడ్డి ఓరుగల్లులో పర్యటిస్తారని అధికార వర్గాలు వెల్లడించారు.ఈ నెల 9న ఓరుగల్లుకు సీఎం రేవంత్ రెడ్డి పర్యటన ఉంటుందని అనాధికారికంగా వార్తలు వచ్చినప్పటికీ భారీ వర్షాల వరదల కారణంగా సీఎం పర్యటన ఉంటుందో ఉండదో అధికారికంగా తెలాల్సి ఉంది.

**-జాతీయ విపత్తుగా కేంద్రం ప్రకటించాలి...సీఎం రేవంత్ రెడ్డి**

మూడు రోజులు భారీ వర్షాల కారణంగా తెలంగాణ రాష్ట్రం అతలాకుతలం అయిందని వరదల వలన రోడ్లు,వంతెనలు,చెరువులు తెగిపోయాయని ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, జనగాం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో వరదల కారణంగా భారీ నష్టం వాటిల్లిందని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పంట నష్టం జరిగిందని ఈ తుఫానును జాతీయ విపత్తుగా గుర్తించి కేంద్రం తెలంగాణకు నిధులను కేటాయించి ఆదుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

**మేడిపల్లి, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 160మంది రోగులకు వైద్యులకు పరీక్షలు నిర్వహించి శస్త్ర చికిత్స అవసరం ఉన్న 85మందిని గుర్తించి మొదటగా 40మందిని ఉచిత రవాణా ద్వారా రేకుర్తి కంటి ఆస్పత్రి తరలించి ఆపరేషన్ నిర్వహిస్తామని, మిగిలిన వారిని సైతం మరో రోజు ఆస్పత్రికి తరలించి ఆపరేషన్ చేయిస్తామని క్లబ్ అధ్యక్షుడు తాటిపాముల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ క్యాబినేట్ పీఎసిటీ ఫోరం గుంటుక చంద్రప్రకాశ్, క్లబ్ కార్యదర్శి వడ్లగట్ల శంకర్, కోశాధికారి గుండేటి గంగాధర్, చైర్మెన్ మేన్నేని ప్రభాకర్‌రావు, పోతు గణేష్, శ్రీరాముల సుదర్శన్, సామల్ల శ్రీహరి, విలాస్, అభిలాస్, శ్రీనివాస్, అనిత తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుని కలిసిన మాజీ ఎంపీపీ బాసాని చంద్రప్రకాష్

శాయంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన వల్లకటి రాజ్‌కుమార్‌ను మంగళవారం హైదరాబాద్‌లోని టిఆర్పిఎస్ భవనంలో మాజీ ఎంపీపీ, మాజీ సొసైటీ చైర్మన్,టిఆర్పిఎస్ నాయకులు బాసాని చంద్రప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలవేసి శాలువాతో సత్కరించారు.పద్మశాలి కులస్తుల సంక్షేమానికి పాటుపడాలని,చేనేత కార్మికుల సమస్యల సాధనకు కృషి చేయాలని కోరారు.దీనిపై రాజ్‌కుమార్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షులు గోషికే యాదగిరి, నిమ్స్ ఆర్ఎంఒ డాక్టర్ రమేష్, టిఆర్పిఎస్ మాజీ గౌరవ అధ్యక్షులు వేముల బాలరాజు, మాజీ ప్రధాన కార్యదర్శి అప్పం శ్రీనివాస్, టిఆర్పిఎస్ నాయకులు నవీన్, గాజు శ్రీనివాస్, హరి పాల్గొన్నారు.

## శాయంపేటను కుడాలో విలీనం చేయడం సరైనది కాదు

**-బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్**

శాయంపేట, సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



శాయంపేట, పెద్దకోడపాక, పత్తిపాక, హుస్సేన్‌పల్లి, మైలారం, తహరాపూర్, కొత్తగట్టుసింగారం, గట్లకానిపర్తి గ్రామాలను కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో విలీనం చేయడం వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడతారని బహుజన సంక్షేమ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మొగ్గం సుమన్ అన్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించిన ప్రభుత్వ అధికారులు ప్రజలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండానే గ్రామసభలను నిర్వహించి తీర్మానం చేసి ఆమోదించడం సరైనది కాదని అన్నారు.అసలు కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ అంటే ఏమిటో గ్రామాల్లో ఉండే పేద ప్రజలకు తెలియదని వాపోయారు.గతంలో కొంతమంది ప్రజాప్రతినిధుల వల్ల నియోజకవర్గం, జిల్లా, డివిజన్ మారితే ప్రజలు చదువుకునే విద్యార్థులు,నిరుద్యోగులు చాలా ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు.కావున ప్రజల యొక్క అభిప్రాయాలను సేకరించిన తర్వాతనే మండలంలోని గ్రామాలను కుడా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలో విలీనం చేయాలని ప్రభుత్వ అధికారులను కోరారు.లేనియెడల ప్రజల పక్షాన ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత మండల నాయకులు మారపల్లి సుధాకర్, నత్తి స్వామి, రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి కేంద్రాలలో పోషణ్ మా కార్యక్రమం

**కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:**

మండలంలోని అయిలాపూర్,సంగెం అయా గ్రామాల్లో అంగన్‌వాడి కేంద్రాలలో పోషణ్ మా కార్యక్రమం నిర్వహించారు.పోషణ్ మా కార్యక్రమంలో భాగంగా మా ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులకు కథ వివరించారు.6నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకు టేక్ హోమ్ రేషన్ పంపిణి చేశారు.ఏక్ పేయిడ్ మాకే నామ్‌తో పిల్లలు,తల్లిదండ్రులు మొక్కలు నాటారు. అంగన్‌వాడి సూపర్‌వైజర్ రాధిక,కార్యదర్శులు, ఎఎన్ఎంలు,అంగన్‌వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేయాలి

*గార్ల, సెప్టెంబర్3 ప్రభాతవార్త:*

మండల పరిధి రాంపురం గ్రామసమీపంలోని పాఖాలయేటి చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించడానికి కృషి చేయాలని గార్ల మండల పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ తెలంగాణ రాష్ట్రప్రభుత్వ సలహాదారులు వేం నరేంద్రరెడ్డిని కోరారు. ఆకేరువాగు వరదతాకిడికి కారులో కొట్టుకొనిపోయి మృతిచెందిన వ్యవసాయశాఖ యువ శాస్త్రవేత్త నూనావత్ అశ్విని, తండ్రి మోతిలాల్ కుటుంబాన్ని మంగళవారం పరామర్శించడానికి సింగరేణి మండలం గేటుకారేపల్లి గంగారం తండాకు వచ్చిన రాష్ట్రప్రభుత్వ సలహాదారులు వేం నరేంద్రరెడ్డిని గార్ల మండల సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య ఆద్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా చైర్మన్ వివరిస్తు గార్లమండల రాంపురం పరిధిలో పాఖాలయేటిపై తక్కువ ఎత్తులో చెక్‌డ్యాం నిర్మాణంతో వర్షాకాలం మూడునెలలు వరదనీరు తాకిడితో మండలానికి రాకపోకలు లేక యేండ్ల సంవత్సరాల నుండి రాంపురం, మద్దివంచ పంచాయితీల పరిధజలోని గిరిజన గ్రామాల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని, అవస్థలు తీరాలంటే హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం జరగాలని అందుకు నిర్మాణం కోసం ప్రభుత్వం నుండి నిధులు మంజూరుకు కృషి చేయాలని కోరారు. వెంటనే ఆయన స్పందించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సంప్రదింపులు చేసి గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించి



నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారని చైర్మన్ దుర్గాప్రసాద్ తెలిపారు. ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీచైర్మన్ భూక్య నాగేశ్వరావు, మండల కాంగ్రెస్ నాయకులు మన్నేపల్లి సైదయ్య, మన్నేపల్లి వెంకయ్య, లింగాల నాగేశ్వరావు, సొసైటి డైరక్టర్ పసుపులేటి వెంకటేశ్వర్లు, ప్రసాద్, కొల్లి వెంకటేశ్వర్లు, మహ్మద్ మోహిన్, గులగట్టు లెనిన్, భూక్య అశోక్, నాగార్జున్, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## చెరువులు, కుంటలు గండ్లుపడిన కాలువలకు మరమ్మతులు చేపట్టాలి

*గార్ల, సెప్టెంబర్3 ప్రభాతవార్త:*

గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు తెగిపోయిన చెరువు, కుంటలను, గండ్లుపడిన కాలువలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అఖిలభారత సంఘం జిల్లా కార్యదర్శి జి.సక్రు డిమాండ్ చేశారు. మంగళవారం పార్టి ఆద్వర్యంలో భారివర్షాలకు సంభవించిన నష్టం, సహాయకచర్యలు చేపట్టాలని సంబందిత అధికారులకు వినతిపత్రాలు అందించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు చెక్‌డ్యాం మీదుగా భారిగా పొంగిప్రవహిస్తున్న పాఖాలయేటి వరదతాకిడితో రాంపురం, మద్దివంచ పంచాయితీల పరిధజ గ్రామాలకు మండల కేంద్రంతో రాకపోకలు తెగిపోయినాయని, ఇట్టా ఎన్నో యేండ్ల తరబడి అవస్థలు పడుతు నరకయాతన అనుభవిస్తున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి హైలెవల్ బ్రిడ్జినిర్యాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. వరదతాకిడికి పంటలు నీటమునిగి రైతులు మనోవేధన అనుభవిస్తున్నారని పంటనష్టాన్ని అంచనా వేయించి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు. వరదలకు కరెంట్ స్థంబాలు నేలకొరిగి చీకటిలో గ్రామాలు మగ్గుతున్నాయని యుద్ద ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, రాష్ట్రంలో తక్షణమే పంటభీమా పథకాన్ని అమల్లోకి తేవాలని, ఇంకా వర్షాలు పడనున్నాయి వరదప్రమాదం పొంచి ఉన్న గ్రామాలకు ముందస్తుగానే తగిన సహాయకచర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సూత్రపు మనోహర్, మట్టపల్లి వీరభద్రం, వాంకుడోత్ సక్రు, మాళోత్ మాన్యా, పివైఎల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ గణేష్, మంగయ్య, నానిబాబు, సర్వయ్య, వీరన్న, హనుమంతు, చిట్టిబాబు, తదితరులున్నారు.

## వీదిన పడ్డ సీతరాంతండా వాసులు

### -ఇంటికో దీనగాధ

*కురవి, సెప్టెంబర్3, ప్రభాతవార్త*



ఇటీవల కురిసిన భారీ వర్షానికి సీతారంతండా రోడ్డున పడింది. గత శనివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి తండాలో రాత్రి 2గంటల సమయంలో నీరు చేరడంతో ఒక్కసారిగా తండావాసులు ఉలిక్కిపడ్డారు. ఏం చేయాలో తెలియని పరిస్థితిలో తలోదిక్కు ఇండ్లపైకి ఎక్కి ప్రాణాలు రక్షించుకున్నారు. తండాలోని ఇండ్లకు సబ్జాలెవల్‌లో నీరు రావడంతో ఇంట్లో ఉన్న బియ్యం, పప్పు, ఇతర సామాగ్రి నీటిలో తడిసి ముద్దైంది. ఇంట్లో ఉన్న మంచాలతో సహా వరదకు కొట్టుకపోయాయని కట్టుకున్న బట్టలు తప్పా ఏమి మిగల్లేదని తండావాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పాకాల ఏరులో కొట్టుకొచ్చిన మృతదేహం

*బయ్యారం, సెప్టెంబర్3, ప్రభాతవార్త*

రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు బయ్యారం మండలంలో పాకాల ఏరు ఎగువ ప్రాంతం నుండి వస్తున్న వరదలో మృతదేహం కొట్టుకొచ్చి స్థానిక రైతు కొల్ల హరినాథ్‌కు చెందిన జమాయిల్ తోటలోని చెట్లమద్య చిక్కుకొని ఉంది. గుర్తించిన స్థానికులు మంగళవారం పోలీసులకు సమాచారం అందించడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యుద్దప్రాతిపదికన విద్యుత్ పునరుద్దరణ

*గార్ల, సెప్టెంబర్3 ప్రభాతవార్త:*



గత మూడురోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారివర్షాల ప్రభావంతో వరదతాకిడికి గురై నిలిచిపోయిన విద్యుత్ సరఫాను యుద్ద ప్రాతినదిక మరమ్మతులు చేపట్టి విద్యుత్‌ను పునరుద్దించడం జరిగిందని విద్యుత్ ఏఈ మహేంద్రబాబు తెలిపారు. మండల పరిధిలోని మున్నేరు వాగు పరిధిలోని రాంపురం, మద్దివంచ గ్రామాలకు భారి వర్షాల ప్రభావంతో గత రెండు రోజులుగా విద్యుత్ నిలిచిపోయిందని, చీకటిలో మగ్గుతున్న పరిస్థితుల్లో సోమవారం రాత్రి 9గంటల వరకు విద్యుత్ సిబ్బంది శ్రమతీసుకొని రాంపురం, మద్దివంచ గ్రామాలకు విద్యుత్‌ను పునరుద్దించడం జరిగిందని తెలిపారు. శ్రమించి విద్యుత్‌ను పునరుద్దించిన విద్యుత్ ఏఈ మహేంద్రబాబు, విద్యుత్ లైన్‌మెన్‌లు, సిబ్బందిలకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆర్థికంగా ఆదుకోవాలి

*గార్ల, సెప్టెంబర్3 ప్రభాతవార్త:*




గతరెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పంటలు నిటమునిగి పంటనష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం చెల్లించి ఆర్ధికంగా ఆదుకోవాలని సిపిఐ రైతుసంఘం మండల అద్యక్షులు రాగంరమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రైతుసంఘం నాయకులు నీటమునిగి నష్టపోయిన పంటను క్షేత్రసాయిలో సందర్శించి రైతులను ఓదార్చారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు నీటిమునిగి నష్టపోయిన రైతుకు ఎకరాకు 25వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మండల వ్యవసాయ అధికారులు నష్టపోయిన పంటలను నష్టాన్ని అంచనావేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు దూపాటి జనార్ధన్, రాగం సత్యనారాయణ, కట్టెబోయిన పిచ్చయ్య, పొన్నం వెంకన్న, సక్రు, చెవుకాళ్ళ భిక్షం, తదితరులున్నారు.

## హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి వెంటనే నిధులు మంజూరు చేయాలి

*గార్ల, సెప్టెంబర్3 ప్రభాతవార్త:*

వర్షాకాలం మూడునెలలు పాఖాలయేటి వరదప్రవాహం చెక్‌డ్యాం మీదుగా ప్రవహిస్తు గార్ల మండల కేంద్రంతో రాకపోకలు తెగిపోయి ఎన్నో యేండ్ల తరబడి రాంపురం, మద్దివంచ పంచాయితీల పరిధి గిరిజన గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారని రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రేస్ ప్రభుత్వం స్పందించి వెంటనే హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని మంగళవారం చెక్‌డ్యాం వద్ద మండల పార్టి ఆద్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతు గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వరదతాకిడి గురైన ప్రాంతాలను సందర్శించేందుకు మహబూబాబాద్ జిల్లాకు వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిర్మాణం చేపడుతామని హామీలు ఇవ్వడమే హామీలకే పరిమితమవుతు ప్రభుత్వాలు మారుతున్నాయి కాని రాంపురం, మద్దివంచ పంచాయితీల పరిధజ గ్రామాల ప్రజల హరిగోసలు తీరడం లేదని ఆవేధవ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరుకు మంత్రులు, ఎమ్మెల్యేలు కృషి చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు వంగూరి పెద్దవెంకటేశ్వర్లు, వీరస్వామి, అలవాల రామకృష్ణ, కుంట రామకృష్ణ, కందునూరి ఉమా మహేశ్వరావు, భిక్షం, కోటయ్య, రాంబాబు, తదితరులున్నారు.



# వరద బాదితులకు అండగా ఉంటాం : మాజీ ఎమ్మెల్యే

## రావిరాల,ఆలేరు గ్రామాలను సందర్శన

**నెల్లికుదురు, సెప్టెంబర్ 3,ప్రభాతవార్త** ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మండలంలోని రావిరాల,ఆలేరు గ్రామాలు వరదతాకిడికి గురికాగ స్థానిక మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ పార్టీ నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి, కార్యకర్తలతో కలిసి హుటాహుటినా గ్రామా లను సందర్శించి, ప్రజల ఇంట్లోకి నీరు చేరిన బాదితులను,కూలిన ఇండ్ల బాదితులను, తెగిన చెరువు కట్టలను,గ్రామాల్లో వర్షాలకు ప్రజలు పడ్తున్న సమస్యలు, రైతుల ఇబ్బందులను తెలుసుకుని,ప్రజలు ధైర్యంగా ఉండాలని, తాము ప్రజల పక్షాన నిలపడుతామని తాము ఉన్నామనే భరోసాను కల్పించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.. .గ్రామానికి జీవనాదారమైన చెరువు కట్టలు తెగిపోవడంతో రైతుల పంట పోలాలు మెరలు కట్టాయని, గ్రామాల్లోని ప్రజలు అనేక ఇబ్బందులను పడ్తున్నారని, ప్రజలకు కనీసం తినడానికి తినే నిత్యవసర సరుకులు కూడ వర్షానికి తడిసి పాడైపోవడం బాదాకరం అన్నారు.ఈ పరిస్థితుల్లో ప్రజలకు తక్షణమే ప్రభుత్వం స్పందించి నిత్యవస సరుకలతోపాటు నష్టపోయిన రైతులకు ఎకరాకి రూ.30వేలు, ఇండ్లు కూలిన బాదితులకు రూ.5లక్షలు, స్కూల్ విద్యార్థులు ఉచిత నోటు,



పాఠ్యపుస్తకాలు అందచేయాలని డిమాండ్ చేశారు.తక్షణమే అందించాల్సిన తక్షణ వరద సహాయాన్ని 48గంటలైన అందించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటీసి, ఎంపిపి, ఎంపిటీసి, సర్పంచ్‌లు, పిఏసిఎస్ చైర్మెన్లు,రైతులు,రైతు నాయకులు,అయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కారుకులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

నర్సింహులపేట,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన బంధం చెర్వు కట్ట ఇటీవల కురిసిన వర్షాలకు తెగింది.మంగళవారం కారుకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ చెర్వుకింద పారుకం రైతులు డిప్యుటి తహశీల్దార్,ఏఓ,విద్యుత్ ఏఈ వినతి పత్రం అందించాలని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .చెర్వులో చేపలకోసం ముదిరాజ్ సొసైటీ వారు మత్తడివద్ద వలలు ఏర్పాటు చేయడంతో వలకు చెత్తాచెదారం తట్టి చెరువు నిండిన తరువాత మత్తడిద్వార బైయటికి వెళ్ళాల్సిన చెరువునీరు వెళ్ళకుండా చెరువులోనే ఉండి వరద ఉధృతికి రెండుచోట్ల కట్టతెగడానికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు.చెరువు కట్ట తెగడం వలన 130 ఎకరాల రైతుల పోలాల్లో నష్టపోయారాన్నారు.ప్రభుత్వం తక్షణమే మరమత్తులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో రైతులు అలువాల నవీన్,తాడబోయిన వెంకన్న, వెన్నం పుల్లారెడ్డి ,బోగి నర్సయ్య,బొమ్మిశెట్టి రాములు,గుండా బిక్షం,మహిళా రైతులు చెన్నూరు హైమావతి, నర్సింమారెడ్డి, కొండ్రెట్టి శ్రీనివాస్ రెడ్డి, చిలువేరు యాకన్న,పల్లె భూదయ్య,వేముల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కుంట తెగింది తక్షణ చర్యలు చేపట్టాలి : రైతులు

నెల్లికుదురు,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



మండలంలోని నైనాల గ్రామానికి చెందిన కాశబోయిన కుంట చెర్వు ఇటీవల కురిసన వర్షాలకు తూము పక్కనే కోతకోసి తెగిపోవడంతో చెరువులోనుండి నీరు వృధాగా వెళ్ళిపోతుందని,దీనితో రైతుల పోలాల్లో నిలువెత్తు ఇసుక మెటలు ఎర్పడుతున్నాయని,తక్షణమే అధికారులు స్పందించి చెర్వుగండిని పూడ్చి రైతులను ఆదుకోవాలని గ్రామానికి చెందిన రైతులతోపాటు కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు యాసం యాకయ్య,ఉపాద్యక్షులు,మహాబాద్ బ్లాక్ కాంగ్రేస్ ప్రధాన కార్యదర్శి దండంపల్లి సైదులు,బిఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దండంపల్లి వెంకటసాయిలు,బండారి సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వర్షాలకు ఏర్పడిన సమస్యలను తీర్చాలి

నెల్లికుదురు,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



ఇటీవల కురిసన వర్షాలకు మండలంలోని మదనతూర్తి గ్రామంతోపాటు తండాల్లో ఏర్పడిన సమస్యలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే పనులు చేపట్టాలని నాయకులు కొప్పు శ్రీనివాస్,ఎండి మౌలాన,జగ్జీవన్,బానోతు నరేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సదంర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ...గ్రామశివారు టీక్యా తండాలో ఇండ్లు కూలిపోవడంతోపాటు విద్యుత్ స్థంబాలు,పంటపోలాల్లో మునిగిపోయాయన్నారు.మదనతూర్తికి వెళ్ళు రొడ్డుకొట్టుక పోవడంతో తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లిందన్నారు. గ్రామంలో దుండి తరుపతమ్మ ఇల్లు నెలమట్టం అయ్యిందని ఇలా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతన్న గ్రామాన్ని పరిసర తండాను అధికారులు సందర్శించి సమస్యలను గుర్తించి తక్షణ పనులు చేపట్టాలని,కూలిన ఇండ్ల బాదితులు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బానోతు యాకన్న,వాంకుడోతు బాలాజీ,గుగులోతు మహేష్,గుగులోతు మోతిలాల్,గుండెపాక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం : బిజేపి

నెల్లికుదురు,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన వర్షాల్లో నష్టపోయిన వరద బాదితులను ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని,మంత్రి పర్యటించిన నిదులు మంజూరి చేయకపోవడం బాదాకరమని యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి గుగులోతు మదన్‌లాల్ విమర్శించారు.మంగళవారం మండలంలోని రావిరాల గ్రామాన్ని సందర్శించి ప్రజల పడ్తున్న సమస్యలను తెలుసుకుని బాదితులకు అండగా నిలపడుతామని భరోసా కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....వరద ముంపుకు గురైన మండలంలోని రావిరాల గ్రామాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందర్శిస్తామని చెప్పి,కేవలం పట్టణ ప్రాంతాలనే సందర్శించి గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యలు గాలికొదిలేయ్యడం పట్ల ప్రజాపాలన అని చెప్పుకుంటున్న కాంగ్రేస్ ప్రభుత్వానికి ప్రజల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉందో తెలుస్తుందన్నారు.ముంపుకు గురైన రావిరాల గ్రామానికి తక్షణమే రూ.10కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

## వరధల్లో చిక్కుకున్న వృద్దులను కాపాడిన జర్నలిస్టుకు సన్మానం

**నెల్లికుదురు,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త** ఇటీవల మండలంలో కురిసన వర్షాలకు మండలంలోని రావిరాల గ్రామ చెరువుకట్ట తెగడంతో బారీ వరుదలో చిక్కుకున్న గ్రామంలో ఓ ఇంటిలోనుండి ఇద్దరు వృద్దులు తమ ప్రాణాల ను రక్షించండి అని అరుస్తున్న అరుపులకు స్పందించిన బహుజన న్యూస్ రిపోర్టర్ జిలుకర శ్రీనాద్ తన ప్రాణాలను లెక్కచేయకండా సురక్షితం గా వృద్దులను రక్షించడానికి చేసిన సహసోపేతమైన ధైర్యాన్ని ప్రదర్శించిన నేపద్యంలో వివిద రాజకీయ,ప్రజా సంఘాల నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, డిసిసి ఉపాద్యక్షులు బాలాజీ నాయక్, కిసాన్‌సెల్ రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల గుట్టయ్యగౌడ్,మాలమహానాడు రాష్ట్రనాయకులు దాసరి ప్రకాష్,, కుమారస్వామి,ఎంఎం అధికార ప్రతినిధి మహేష్, సామాజిక కార్యకర్త మాదరి ప్రశాంత్,ప్రవీణ్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.



## నష్టపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి : ఏఐకెఎంఎస్

నెల్లికుదురు,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాల్లో కుంటలు, చెరువులు తెగడంతో పంటలు నీటి పాలుకావడంతోపాటు పోలాల్లో ఇసుక మెటలు ఏర్పడ్డాయని ఈ క్రమంలో వర్షాలకు నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ మంగళవారం ఏఐకెఎంఎస్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందచేశారు.ఈ మేరకు ఏఐకెఎంఎస్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పంటపోలాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..పంట నష్టపోయిన రైతులకు వరి పంటకు ఎకరాకి రూ.70వేలు,ఇతర పంటలకు ఎకరాకి రూ.60వేలు ఇవ్వాలని, కూలిన ఇండ్ల బాదితులకు ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐకెఎంఎస్ జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయిలు, తొర్రూరు డివిజన్ కార్యదర్శి బిక్షపతి,సహాయ కార్యదర్శి యాకుబ్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన ఏఓ



**దంతాలపల్లి,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త** మండలంలోని దాట్ల,బీరిశెట్టిగూడెం గ్రామాల్లో ఇటీవల కురిసిన బారీ వర్షాలకు నీటమునిగి దెబ్బతిన్న వరి,పత్తి, మొక్కజొన్న తదితర పంటలను మంగళవారం ఏఓ పరిశీలించి,నష్టపోయిన రైతుల పంటల జాబితాను ఉన్నతాధికారులకు జాబితా అందచేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ శిరీష్ తదతరులు పాల్గొన్నారు.

## బారీ వర్షాలకు తడిసిన ముద్దైన పెసల్లు

**ఇనుగుర్తి,సెప్టెంబర్ 3, ప్రభాతవార్త** రైతు కష్టార్జితం పంటపండించి మార్కెట్లో అమ్ముకోవడానికి చేతికొచ్చిన పెసల్లు ఇటీవల కురిసన వర్షాలకు తడిసిన క్రమంలో పనికిరాకుండా ఉన్న దాన్యాన్ని చూపిస్తూ పడ్తున్న బాదకరమైన సంఘటన మండలంలోని లక్ష్మిపురం గ్రామంలో చోటుచేసుకుంది. బాదిత రైతు భాణాల చిన్న ఉప్పలయ్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి..తాను 3ఎకరాల పెసల్ల పంటసాగు చేయగా కోత కోసిన అనంతరం పెసర దాన్యంను చేను వద్ద ఉంచడం జరిగిందన్నారు. ఆకాస్మాత్తుగా వచ్చిన బారీవర్షానికి 20కింటాల పెసల్లు తడిసి ముద్దై మొలుకలు రావడం జరిగిందని కన్నీళ్ళ పర్యాంతమయ్యారు.ప్రభుత్వం తనను ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.



## వరద బాధితులకు ఒక్కరోజు వేతనాన్ని కేటాయించిన ఉద్యోగ జెఎసి

మహబూబాబాద్,సెప్టెంబర్3,(ప్రభాతవార్త




రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు తుఫాను ప్రభావంతో నష్టపోయిన ప్రజలకు తమవంతు సహాయంగా సిఎం సహాయనిధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు తమ ఒక్కరోజు వేతనం రూ.130కోట్లు అందజేస్తున్నట్లు ఉద్యోగ సంఘం జెఎసి నాయకులు టిఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి విరాళంకు సంబంధించిన హామి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మైస రోహిత్, రజిత్, ఉష, సురేష్, రాజ్యలక్ష్మి, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## అంతరించి పోతున్న చెరువులను కాపాడుకుందాం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్3,(ప్రభాతవార్త



అంతరించి పోతున్న చెరువులను కాపాడుకుందామని హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న అన్నారు. మంగళవారం వారి కుమార్తెల పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి హాజరైన సంఘమిత్ర ప్రధాన కార్యదర్శి ఉప్పలయ్య మాట్లాడుతూ పుట్టినరోజు, పెళ్లిరోజు, రాఖీ పర్వదినం తదితర శుభకార్యాలకు పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ మన అందరి సామాజిక బాధ్యత అని దాంతోపాటుగా వన్యజీవుల పట్ల ప్రేమ దయ, సానుభూతి కలిగి ఉండాలన్నారు. దైద వెంకన్నను ఆదర్శంగా తీసుకొని మనమందరం ముందుకు పోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పలయ్య, వీరస్వామి, మల్లన్న, ఫిరోజ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పసి పిల్లల తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త

పసిపిల్లల తల్లులు పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని సీడీపీఓ మధురిమ అన్నారు. మండల కేంద్రం అంగన్వాడీ సెంటర్లో మంగళవారం పోషణ మాసం సందర్భంగా ఉత్సావాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పసి పిల్లల తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీ సెంటర్లను బలోపేతం చేయాలన్నారు. చిన్న పిల్లల సంఖ్యను పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ హేమలత, సూపర్వైజర్ జయరాణి, అంగన్వాడీ టీచర్ శ్రీదేవి, ఆశా కార్యకర్త సరళ పాల్గొన్నారు.



## ఆటోడ్రైవర్ కుటుంబానికి పరామర్శ మృతులకు నివాళులు

కేసముద్రం, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త



మండలంలోని విలేజీ కేసముద్రంకు చెందిన ఆటో డ్రైవర్ మలిశెట్టి సురేష్ తండ్రి వీరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను స్థానిక సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ మంగళవారం పరామర్శించారు. మృతి చెందిన రోజు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఆర్థికసహాయం అందించిన సమ్మయ్యగౌడ్ మంగళవారం కూడా మృతుడి కుటుంబ సభ్యులకు బియ్యం సాయంగా అందించారు. ఆయన వెంట చిట్ల రవి, సామల నర్సయ్య, కీర్తి సురేందర్, మాసాడి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## అమీనాపురంలో ఆరోగ్య శిబిరం

కేసముద్రం, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త




మండలంలోని అమీనాపురం గ్రామంలో తిమ్మంపేటకు చెందిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వారి ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక వైద్యశిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో పలువురు గ్రామస్తులకు వివిధ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సురేష్ మాట్లాడుతూ ఈ వర్షాకాలం సీజన్‌లో వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. సీజనల్ వ్యాధుల నివారణ కొరకు గ్రామాలలో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి భిక్షపతి, పంచాయతి కార్యదర్శి కె శిరీష, ఎఎన్ఎం యాకమ్మ, ఆశ వర్కర్లు మహేశ్వరి, సీనమ్మ, సునీత పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న వారు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలి

చిల్పూరు, సెప్టెంబరు 3 (ప్రభాతవార్త :

చిల్పూరు మండలకేంద్రంలోని వేంకటేశ్వరపల్లి గ్రామంలో గత రెండురోజులుగా కురుస్తున్న వర్షా ప్రభావానికి గ్రామంలోని శిథిలాల వ్యవస్థలో ఉన్నటువంటి పులిగిల్ల ప్రేమలత, బట్టమేకల యాదమ్మ రెండుపెంకుటిల్లను మండల స్పెషల్ ఆఫీసర్ మాధవిలత గుర్తించారు. ఈసందర్భంగా వారిని సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని ఆదేశించారు. అనంతరం అంగన్‌వాడీ సెంటర్‌లో పిల్లలకు అందచేస్తున్న ఆహారంను పరిశీలించారు. కార్యక్రమంలో జీపీ సెక్రటరీ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త

గ్రామాల్లో ఇంటి పన్నులు వంద శాతము వసూలు అయ్యేలా చేయాలని నర్సంపేట డివిజనల్ పంచాయతీ అధికారి రాజీవ్ కుమార్ అన్నారు. మండలంలోని గిర్నిబావిలో మంగళవారం ఇంటి పన్నుల లైసెన్స్ ఫీజుల స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీలోపు వంద శాతము నల్ల ఇంటి పన్నులు లైసెన్స్ ఫీజులు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీధర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి నూనె రాజేంద్రప్రసాద్, కారోబార్ ముస్కు రాజు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## వివాహిత అదృశ్యం

గూడూరు, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త



మండలంలోని భూపతిపేట గ్రామానికి చెందిన వివాహిత బైరి మమత (25) మంగళవారం తెల్లవారుజామున ఇంట్లో నుండి అదృశ్యమైనట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. నిండు గర్భవతిగా ఉన్న ఈ వివాహిత భర్త వేధింపుల నేపథ్యంలో అదే గ్రామంలోని తన పుట్టినింట్లో తల్లి వద్ద ఉంటున్నదని, ఇటీవల ఆసుపత్రికి వైద్య పరీక్షకై వెళ్లిన సమయంలో తన కడుపులోని బిడ్డ ఆరోగ్యంగా లేదని వైద్యులు చెప్పడంతో ఆరోజు నుండి మనోవేదనతో ఉన్న తన కూతురు మంగళవారం తెల్లవారుజాము నుండి కనిపించకుండా పోయిందని తల్లి సుంకరి యాకమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## మాజీ మంత్రి కారుపై దాడి హేయమైన చర్య

గూడూరు, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త

ఖమ్మం జిల్లాలో వరద బాధితులను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ మంత్రులు హరీష్‌రావు, సబితాఇంద్రారెడ్డి, పువ్వాడ నాగేశ్వర్‌రావు, జగదీశ్వర్‌రెడ్డిలు ప్రయాణిస్తున్న కారుపై దాడికి యత్నించడం హేయమైన చర్య అని ఎన్టీవిఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బానోతు రామన్ననాయక్ ఖండించారు. ఇలాంటి దాడులకు బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం భయపడబోదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఇలాంటి దాడులను ఎన్నింటినో ఎదుర్కొన్న గుండె ధైర్యమున్న నాయకత్వమన్నారు. మాజీ మంత్రులు ప్రయాణిస్తున్న కారుపై జరిగిన దాడికి కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని, దాడికి పాల్పడ్డవారిని అరెస్టు చేసి హరీష్‌రావుకు భద్రత పెంచాలని డిమాండ్ చేసారు.

## వరదబాధిత కుటుంబాలకు బియ్యం పంపిణి

కేసముద్రం, సెప్టెంబర్ 3, (ప్రభాతవార్త

అకాల వర్షాలతో సంభవించిన వరదల వల్ల పట్టణంలో ఇబ్బంది పడ్డ కుటుంబాల వారికి కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ ఆధ్వర్యంల మంగళవారం బియ్యం పంపిణి చేసారు. దాతల సహకారంతో చేపట్టిన పంపిణి కార్యక్రమంలో పట్టణంలోని సంతోష్‌నగర్ కాలనీ, రామమందిరం వీధి, హైస్కూల్ రోడ్డు ప్రాంతాలకు చెందిన 150 కుటుంబాలకు 17 క్వింటాళ్ల బియ్యం అందజేసారు. బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు కూడా పంపిణి చేసారు. ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే మురళీనాయక్, ఎంపి బలరాంనాయక్‌ల సూచనల మేరకు తాము బియ్యం పంపిణికి ముందుకొచ్చామని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, జిల్లా నాయకుడు గంట సంజీవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ బండారు వెంకన్న, బండారు దయాకర్, రావుల మురళి, ఓలం రమేష్, వేముల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి కదిర సురేందర్, తెరాల భద్రం, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు కూరెల్లి సతీష్, వసంతరావు, నాగరాజు, సుధాకర్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**

**మరిపెడ, సెప్టెంబర్3, ప్రభాతవార్త**

గత నాలుగు రోజుల క్రితం భారీ వర్షాలతో దెబ్బతిన్న రోడ్ల మరామత్తును యుద్ధప్రాతిపదికన చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం మండలంలోని పురుషోత్తమాయగూడెం ఆకేరు వాగు ఉధృతికి దెబ్బతిన్న రోడ్లను పరిశీలించి వరదతో చుట్టుముట్టిన సీతారాంతండాను గిరిజనులను పరామర్శించారు. వారిని మేమున్నామనే మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వరద బాధితులు ఎవరు అధైర్యపడొద్దని అన్నారు. అందరు ధైర్యంగా ఉండాలని అధికారులు మీకు అండగా నిలబడుతారని హామి ఇచ్చారు. ప్రకృతి వైపరిత్యాలతో దెబ్బతిన్న ఇండ్లకు, పంటపొలాలకు ఎకరాకు రూ.10వేల చొప్పున నష్టపరిహారం చెల్లిస్తామని, తెలిపారు. సీతారంతండాలోని విద్యార్ధిని విద్యార్ధుల సర్టిఫికెట్స్‌గాని రైతుల పట్టాదారు పాస్‌పుస్తకాలు కరాబైన వారికి ధరకాస్తు చేసినట్లైతే వారికి త్వరితగతిన సర్టిఫికెట్లు ఇప్పించే బాధ్యత కలెక్టర్లేదనన్నారు. తండావాసుల నష్ట పరిహారాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలని అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, మానుకోట ఎంపి బలరాంనాయక్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రాంచంద్రునాయక్, ఎమ్మెల్యే మురళినాయక్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, నాయకులు నూకల నరేష్‌రెడ్డి, కాలం రవిందర్‌రెడ్డి, రాంలాల్, ఒంటికొమ్ము యుగంధర్‌రెడ్డి, రఘువీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## దర్గా ఉత్సవాలలో పాల్గొన్న స్పీకర్





**హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త**

ప్రముఖ దర్గా ఉత్సావాలుగా పేరుగాంచిన దర్గా కాజీపేటలోని హజ్రత్ సయ్యద్ షా అఫ్జల్ బియాబాని దర్గా ఉత్సవాలలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొన్నారు. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ నుండి దర్గా కాజీపేటలోని దర్గాకు వచ్చిన స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు దర్గా పీఠధిపతి సయ్యద్ షా గులాం అఫ్జల్ బియాబాని తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. దర్గాను దర్శించుకున్న స్పీకర్ ప్రసాద్ కుమార్ పీఠధిపతి ఖుస్రూ పాషా, ఇతర ప్రముఖులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. స్పీకర్‌తో పాటు దర్గాను దర్శించుకున్న ప్రముఖులలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా యంత్రాంగం తరపున స్పీకర్ ప్రసాద్‌కు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో వెంకటేష్ పుష్పగుచ్చాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు.

## విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలు పెంపొందించేందుకు కృషిచేయాలి

**జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టిపెట్టాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సూచించారు. నవంబరులో జాతీయ వ్యాప్తంగా నిర్వహించే నేషనల్ అచీవ్మెంట్ సర్వే (ఎన్.ఎ.ఎస్-2024)లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడానికి ప్రణాళిక రూపకల్పనపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ అధికారులు వివిధ సంక్షేమ పాఠశాలలు, ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులకు గూగుల్‌మీట్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ ఎన్ఎఎస్-2024 పరీక్ష నిర్వహించనున్న 3, 6, 9తరగతుల విద్యార్థుల ప్రతిభా సామర్థ్యాలను పెంపొందించడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని, దానికి అనుగుణంగా ప్రశ్నాపత్రాలను రూపొందించి ప్రతీ వారం చివరిరోజున స్లిప్‌టెస్ట్ నిర్వహించాలన్నారు. అందుకు విద్యార్థులు సిద్ధమయ్యేలా ముందుగా సబ్జెక్టు వారిగా క్వశ్చన్‌బ్యాంక్ తయారుచేసి వారికి సంపూర్ణ అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులను కోరారు. ప్రభుత్వ పాఠశాలలతోపాటు ప్రైవేటు పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లోని ప్రతీ విద్యార్థిపట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. విద్యార్థికి అర్థమయ్యే రీతిలో ప్రశ్నాపత్రం రూపొందిస్తూ సమాధానాలను రాబట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు. మల్టీపుల్‌ఛాయిస్ వంటివి ఉపాధ్యాయులు తయారుచేసి విద్యార్థులకు అవగాహన పర్చాలన్నారు. నిరంతర సాధనతోనే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, అందుకు ప్రణాళికాబద్దంగా తరగతి బోధన, అభ్యసన ఫలితాల సాధన, నిరంతర మూల్యాంకనంలను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యలో విద్యార్థికి మెలకువలు నేర్పించాలని, విద్యపై పట్టు సాధించే విధంగా సంసిద్ధం చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, విద్యాశాఖ అధికారి కె.రాము, అకాడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీనివాస్, అన్ని సబ్జెక్టుల జిల్లా రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.



## పాలకుర్తి-వావిలాల మధ్య ఘోర రోడ్డు ప్రమాదం



**పాలకుర్తి, సెప్టెంబరు 3 ప్రభాతవార్త :**



పాలకుర్తి - వావిలాల గ్రామాల మధ్య జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతిచెందగా మరో నలుగురు తీవ్రంగా గాయపడగా కొంతమంది స్వల్పగాయాలతో బయటపడిన సంఘటన మంగళవారం ఉదయం నెలకొంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... తొర్రూరు డిపోకు చెందిన టీఎస్24 జె 0152నంబరుగల ఆర్టీసీ హైర్ బస్సు పాలకుర్తి నుంచి తొర్రూరుకు వెళ్లుతుండగా తొర్రూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్లుతున్న ఏపీ31 టీడీ 0858నంబరుగల లారీ వావిలాల సమీపంలో అతివేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును మధ్యలో ఢీకొంది. ఈసంఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న పాలకుర్తికి చెందిన ఎండి.నసీమా(53), ఎలికట్ట గ్రామానికి చెందిన భార్యాభర్తలు జాటోతు హేమాని(65), బుజ్జమ్మ (58)లలో ఇద్దరు అక్కడికక్కడే మృతిచెందగా మరొకరు చికిత్స పొందుతూ మృతిచెందారు. బస్సులో ప్రయాణిస్తున్న మరో నలుగురికి తీవ్రంగా గాయపడగా మరికొంతమంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. తీవ్రంగా గాయపడిన క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108ద్వారా ఎంజీఎంకు తరలించారు. సంఘటన జరిగిన వెంటనే వరంగల్ ఆర్టీసీ రీజనల్ మేనేజర్ డి.విజయభాను, వరంగల్ డిప్యూటీ రీజనల్ మేనేజర్ కేశరాజు భానుకిరణ్‌లతోపాటు జనగామ డీఎం, పాలకుర్తి డీసీపీ, ఏసీపీలు ప్రమాదం జరిగిన ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులు ఇల్లంద గ్రామానికి చెందిన గొల్లపల్లి విజయలక్ష్మీ, భద్రాచలం మండలం ఇల్లంద గ్రామానికిచెందిన ఎర్ర సత్యవతి, నారాబోయిన గూడెంకు చెందిన తిరుపల్లి నాగమ్మలను ఎంజీఎంకు తరలించారు. సంఘటనపై పోలీసులు లారీ డ్రైవర్‌పై కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణీకులను వేరే బస్సులో వారి ప్రాంతాలకు పంపించారు.

## ఆకేరువాగు వంతెనను పరిశీలించిన ప్రభుత్వవిప్, ఎంపి

**చిన్నగూడూరు, సెప్టెంబర్3, ప్రభాతవార్త**

మండలకేంద్రంలోని ఆకేరువాగు పరివాహక ప్రాంతాన్ని, వరద ఉధృతికి కొట్టుకపోయిన రోడ్డును మంగళవారం డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్, ఎంపి పొరిక బలరాంనాయక్‌తో కలసి పరిశీలించారు. అనంతరం జయ్యారం గ్రామంలో వరద ఉధృతికి తెగిన పెద్దచెరువు గండి ప్రాంతానికి ట్రాక్టర్ మీద వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ వరద వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.10వేలు, పశువులు మరణిస్తే రూ.50వేలు, మేకలు, గొర్రెలు మరణిస్తే రూ.5వేల ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. వరదలకు బుడ్డితండాలో 30కుటుంబాలు నష్టపోయాయని వారికి ఒక్కోకుటుంబానికి రూ.10వేలు అందజేస్తామన్నారు. అకాల వర్షానికి ప్రాణ, పంట, ధన నష్టాన్ని అంచనా వేసి నివేదికను అందించాలని సూచించారు. మండలంలో ఎడు చెరువులు తెగిపోయాయని మూడు రహదారులు ధ్వంసం అయ్యాయని మండల అధికారులు వివరించారు. జయ్యారంలో తెగిన పెద్దచెరువు ప్రాంతానికి ఎమ్మెల్యే స్వయంగా ట్రాక్టర్ నడువుతూ వెళ్లి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.



## ఆపద సమయంలో స్వచ్ఛంద సంస్థలు సహాయం చేయడానికి ముందుకు రావాలి



**జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్**

**ములుగు జిల్లా, ప్రభాతవార్త :**

మంగళ వారం తాడ్వాయి మండలం కొడపర్తి గ్రామంలో వర్షాల ద్వారా నష్టపోయిన 16 కుటుంబాలకు టార్పాలిన్, 14 రకాల నిత్యావసర సరుకులను జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఆర్డిటి సంస్థ ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆపద సమయంలో సహాయం చేయడానికి స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని వారికి ప్రోత్సాహం అందించడం జరుగుతుందని తెలిపారు. తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామంలో రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న 16 గృహాలకు వారి కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని త్వరలోనే ప్రభుత్వం నుంచి కూడా నష్టపరిహారం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాడ్వాయి మండల స్పెషల్ ఆఫీసర్ డి.ఎం.హెచ్.ఓ. డాక్టర్ అలెం అప్పయ్య, స్థానిక తహసీల్దార్ రవీందర్, ఆర్‌డిటి సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.